చదవండి.. చదివించండి..
నేటి శుభోదయ
నిజమైన వార్తలు... నమ్మకమైన పత్రిక
ప్రతిక్షణం.. ప్రజల కోసం...
నిరపేక్ష వార్తలు | నిజాయితీ జర్నలిజం | ప్రజల గొంతుక
వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి
మా వెబ్‌సైట్ www.netishubhodaya.com
వాట్సాప్ 96965 71571
మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!

RNI TELTEL/2024/89620
తెలంగాణ
# నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

GK MEDIA
Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 02 | సంచిక 351 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | మంగళవారం 29 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-

## ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ..
# గెజిట్ విడుదల..?




- దానం నాగేందర్‌పై అనర్హత వేటుతో ఖైరతాబాద్ స్థానం ఖాళీ
- అసెంబ్లీ నుంచి అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ
- హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేయడమే కారణం
- ఉప ఎన్నికలో గెలుపుపై ధీమా వ్యక్తం చేసిన దానం నాగేందర్

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణలో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీ అయినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడటంతో ఈ స్థానాన్ని ఖాళీగా గుర్తిస్తూ తెలంగాణ శాసనసభ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. హైకోర్టు తీర్పును అనుసరించి, 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచే ఆయన సభ్యత్వం రద్దయినట్లు ఈ నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ విజయం సాధించారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి,..... మిగతా 2వ పేజీ లో..

## నార్త్ వర్సెస్ సౌత్ కాదు
# గుజరాత్ వర్సెస్ దేశం
### - సీఎం రేవంత్ రెడ్డి

- కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- ఇది నార్త్ వర్సెస్ సౌత్ కాదు, గుజరాత్ వర్సెస్ దేశం అని వ్యాఖ్య
- ఓటర్ల జాబితా నుంచి 13 కోట్ల ఓట్లు తొలగించారని ఆరోపణ
- రాహుల్ గాంధీని కలిశాకే కాంగ్రెస్‌లో చేరానన్న రేవంత్
- తెలంగాణ అభివృద్ధికి మోదీ సర్కార్ సహకరించడం లేదని విమర్శ



**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రస్తుతం దేశంలో ఉత్తర, దక్షిణ భారత్ మధ్య కాకుండా, 'గుజరాత్ వర్సెస్ దేశం' అన్నట్లుగా పరిస్థితులు నెలకొన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. అసోంకు చెందిన ఓ ప్రముఖ దినపత్రిక నిర్వహించిన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ..... మిగతా 2 వ పేజీ లో..

## హైదరాబాద్‌లో క్యాబ్ డ్రైవర్ ఘాతుకం..
### క్యాబ్ ఎక్కిన మహిళపై లైంగిక దాడికి యత్నం

- దిశ ఘటన జరిగిన ప్రాంతంలోనే మరో దారుణ ఘటన
- కారును నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి లైంగిక దాడికి ప్రయత్నం
- రూ. 60 వేల నగదు ఉన్న బ్యాగుతో పరారైన నిందితుడు
- కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలతో గాలిస్తున్న పోలీసులు

2



## తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత

- నాలుగేళ్ల నిరంతర విద్య నిబంధన తప్పనిసరి అని పునరుద్ఘాటన
- స్థానికతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- రాష్ట్రపతి ఉత్తర్వులను, తెలంగాణ జీవోను సమర్థించిన న్యాయస్థానం

2



## ఎల్ నినో ఎఫెక్ట్: తెలంగాణలో భగ్గుమంటున్న ఎండలు

- తెలంగాణపై ఎల్ నినో ప్రభావం
- సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రతలు
- నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో 35 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత
- రానున్న రెండు రోజుల్లో మరింత పెరగనున్న ఎండలు

2



## టీజీపీఎస్సీ కీలక ప్రకటన..
### పలు ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల

- టీజీపీఎస్సీ పలు ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల
- అక్టోబర్, నవంబర్ నెలల్లో పరీక్షల నిర్వహణ
- అసిస్టెంట్ సైంటిస్ట్, ఏఈఈ, డీఈవో పోస్టులకు తేదీల ఖరారు
- కంప్యూటర్ ఆధారిత విధానంలో జరగనున్న పరీక్షలు

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణలోని నిరుద్యోగులకు కీలక సమాచారం. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పరీక్షల షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేసింది. ఈ పరీక్షలన్నీ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహించనున్నట్లు కమిషన్ స్పష్టం చేసింది. లక్షలాది మంది అభ్యర్థులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పలు కీలక పోస్టులకు సంబంధించిన పరీక్షల తేదీలను టీజీపీఎస్సీ ప్రకటించింది. విడుదల చేసిన .....

2

## ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం మాములుగా ఉండదు
### - దానం నాగేందర్

- ఖైరతాబాద్ ఉపఎన్నికలో నిర్ణయాత్మక ఫలితం వస్తుందని దానం జోస్యం
- ఈసీని వాడుకుని బీజేపీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని విమర్శ
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్

2



# దేవుళ్లను కూడా విభజిస్తారా?
## రేవంత్‌పై బండి సంజయ్ ఫైర్..

- రాముడు, శివుడి మధ్య రేవంత్ రెడ్డి రాజకీయ చిచ్చు పెడుతున్నారన్న బండి సంజయ్
- కులం, ప్రాంతం తర్వాత దేవుళ్లను కూడా విభజిస్తున్న కాంగ్రెస్ అని విమర్శ
- దక్షిణ కాశీ, దక్షిణ అయోధ్య ఉన్న రాష్ట్రంలో ఇలాంటి రాజకీయాలు సరికాదంటూ హితవు
- ప్రధాని మోదీ కాశీ విశ్వనాథుని భక్తుడని, వేములవాడకు వచ్చారని గుర్తుచేశారు
- ఓట్ల కోసం దేవుళ్లను వాడుకుని, ఇప్పుడు విభజిస్తున్నారని తీవ్ర ఆరోపణ



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దేవుళ్లను కూడా విభజించే నీచమైన ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. రాముడు, శివుడి మధ్య రాజకీయ విభజన రేఖలు గీస్తూ, ఉత్తర, దక్షిణ భారత దేవుళ్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. "కులాలు, ప్రాంతాల మధ్య .....

2

## హైదరాబాద్‌లో మళ్లీ చెడ్డీ గ్యాంగ్ కలకలం..?

- హైదరాబాద్ మణికొండలో చెడ్డీ గ్యాంగ్ ప్రత్యక్షం
- అపార్ట్‌మెంట్‌లో చోరీకి పాల్పడి మహిళపై దాడి
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ముఠా సభ్యుల వీడియోలు
- కేసు దర్యాప్తునకు మూడు ప్రత్యేక పోలీస్ బృందాల ఏర్పాటు
- సెక్యూరిటీ గార్డుల పాత్రపై ఆరా తీస్తున్న పోలీసులు



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో మరోసారి చెడ్డీ గ్యాంగ్ కలకలం రేపింది. మణికొండలోని ఒక అపార్ట్‌మెంట్‌లోకి చొరబడిన ఈ ముఠా సభ్యులు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే, నిన్న తెల్లవారుజామున మణికొండలోని ఓ అపార్ట్‌మెంట్‌లోకి చెడ్డీ గ్యాంగ్ సభ్యులు ప్రవేశించారు. నివాసంలోకి చొరబడి దొంగతనానికి పాల్పడుతుండగా, ఒక మహిళ వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో ఆగ్రహించిన దుండగులు ఆమెపై దాడి చేసి...

2

నేటి శుభోదయ
తెలుగు దినపత్రిక
మంగళవారం | హైదరాబాద్
29 - 09 - 2026
www.netisubhodaya.com


### నార్త్ వర్సెస్ సౌత్ కాదు
# గుజరాత్ వర్సెస్ దేశం
**- సీఎం రేవంత్ రెడ్డి**

**మొదటిపేజీ తరువాయి..** ప్రభుత్వం ఏమాత్రం సహకరించడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) టెండర్లకు కేంద్రం ఉద్దేశపూర్వకంగానే అనుమతులు నిలిపివేసిందని మండిపడ్డారు. దేశం నిధులను గుజరాత్‌కు మాత్రమే తరలిస్తున్నారని, అందుకే ఇది గుజరాత్ వర్సెస్ దేశం అనే పోరాటంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో కేంద్ర ప్రభుత్వం పెద్ద కుట్రకు పాల్పడుతోందని రేవంత్ ఆరోపించారు. ఈ ప్రక్రియ ద్వారా పేదలు, ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్లను తొలగిస్తున్నారని, ఇప్పటికే దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించారని, భవిష్యత్తులో మరిన్ని ఓట్లు తొలగించే ప్రణాళికతో ఉన్నారని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్ గో బ్యాక్' ఉద్యమం రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్‌ను కేంద్రం తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని దుయ్యబట్టారు. తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న రేవంత్ రెడ్డి, ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై రెండుసార్లు గెలిచానని, అయితే నాటి ప్రభుత్వంతో పోరాడేందుకు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీలో చేరానని తెలిపారు. 2014 తర్వాత తెలంగాణలో పోరాటం ప్రధానంగా కేసీఆర్‌కు, తనకు మధ్యనే జరిగిందని, తాను అసెంబ్లీలో కంటే జైలులోనే ఎక్కువ సమయం గడపాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. 2017లో రాహుల్ గాంధీని కలిసిన తర్వాత కాంగ్రెస్‌లో చేరానని, ఆయనే తన నాయకుడని నిర్ణయించుకున్నానని చెప్పారు. రాహుల్ గాంధీకి వ్యక్తిగత ఎజెండా లేదని, ఆయన దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తారని కొనియాడారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్‌దే ఏకపక్ష ఆధిపత్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ..
# గెజిట్ విడుదల

**మొదటిపేజీ తరువాయి..** 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనపై అనర్హత వేటు వేయాలని కోరతూ బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అయితే, ఆ పిటిషన్లను స్పీకర్ తిరస్కరించడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్ సెప్టెంబర్ 18న కీలక తీర్పు వెలువరించింది. సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే కాంగ్రెస్ తరఫున లోక్‌సభకు పోటీ చేసిన సమయం నుంచే ఆయనపై అనర్హత వేటు అమల్లోకి వస్తుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ, అక్కడ కూడా ఆయన పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో ఆయన శాసనసభ్యత్వం రద్దు అధికారికంగా ఖరారైంది. ప్రస్తుతం ఆయన మాజీ ఎమ్మెల్యే అయ్యారు. మరోవైపు, త్వరలో జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తానే మళ్లీ విజయం సాధిస్తానని దానం నాగేందర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో మళ్లీ చెడ్డీ గ్యాంగ్ కలకలం..?

**మొదటిపేజీ తరువాయి..** అక్కడి నుంచి పరారయ్యారు. ఆరుగురు సభ్యులు అపార్ట్‌మెంట్‌లోని ఒక బ్లాక్‌లో సంచరిస్తున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. ఈ వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకునేందుకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు, స్థానిక సెక్యూరిటీ గార్డులకు ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలోనూ పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనతో చుట్టుపక్కల అపార్ట్‌మెంట్ల వాసులు భయాందోళన చెందుతున్నారు.

# ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం మామూలుగా ఉండదు : దానం నాగేందర్

**మొదటిపేజీ తరువాయి..** ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్, నియోజకవర్గంలో జరగబోయే ఉపఎన్నికపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలో వచ్చే తీర్పు నిర్ణయాత్మకంగా ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా దానం నాగేందర్, బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని బీజేపీ 'ఓట్ల దొంగతనం' చేస్తోందని, లోక్‌సభ ఎన్నికల్లో ఇదే జరిగిందని విమర్శించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఖైరతాబాద్ సీటు ఫలితాన్ని ఏమాత్రం ప్రభావితం చేయలేదని ఆయన స్పష్టం చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని దానం డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ జరపాలని కోరారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దానం నాగేందర్‌పై అనర్హత వేటును సుప్రీంకోర్టు సమర్థించడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ ఉపఎన్నికలో పోటీకి తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన ఇప్పటికే ప్రకటించారు.

# దేవుళ్లను కూడా విభజిస్తారా?
## రేవంత్‌పై బండి సంజయ్ ఫైర్..

**మొదటిపేజీ తరువాయి..** చిచ్చు పెట్టిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు దేవుళ్ల మధ్య కూడా విభేదాలు సృష్టిస్తూ కొత్త హాలాహలాన్ని తయారు చేస్తోంది" అని బండి సంజయ్ విమర్శించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ, దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం ఉన్న తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. "మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న మహబూబ్ నగర్‌లోనే హరిహర క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మన్యంకొండ ఉంది. శివుడు, విష్ణువుల ఐక్యతకు ప్రతీక అయిన ఆ క్షేత్రం గురించి మీకు తెలియదా?" అని నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ కాశీ విశ్వనాథుడైన శివుడికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మొట్టమొదటి ప్రధాని కూడా ఆయనేనని బండి సంజయ్ గుర్తుచేశారు. "ఎన్నికల సమయంలో దేవుళ్లపై ప్రమాణాలు చేసి ఓట్లు అడిగిన మీరు, ఇప్పుడు అదే ప్రజలను విభజించడానికి దేవుళ్లకు కులం, ప్రాంతం అంటగడుతున్నారు. శివుడి హృదయంలో విష్ణువు, విష్ణువు హృదయం లో శివుడు ఉంటారనేదే సనాతన ధర్మం" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ విభజన రాజకీయాలను హిందువులు గమనించాలని, బీజేపీ నేతలు 'హర్ హర్ మహాదేవ్' అనరని చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, ప్రధాని మోదీ స్వయంగా ఆ నినాదం చేస్తారని స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో క్యాబ్ డ్రైవర్ ఘాతుకం..
## క్యాబ్ ఎక్కిన మహిళపై లైంగిక దాడికి యత్నం

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్ శంషాబాద్‌లో తీవ్ర కలకలం రేగింది. 2019లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిశ ఘటన జరిగిన ప్రాంతం సమీపంలోనే మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ క్యాబ్ డ్రైవర్ తనపై లైంగిక దాడికి ప్రయత్నించాడని ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన బాధితురాలు శంషాబాద్ వెళ్లేందుకు క్యాబ్ ఎక్కింది. అయితే, తొండుపల్లి టోల్‌ప్లాజా సమీపంలోకి రాగానే డ్రైవర్ కారును దారి మళ్లించాడు. సమీపంలోని కొత్వాల్‌గూడ వద్ద నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఆమెపై అఘాయిత్యానికి ప్రయత్నించాడు. అప్రమత్తమైన బాధితురాలు వెంటనే కారులోంచి బయటకు దూకి గట్టిగా కేకలు వేసింది. దీంతో భయపడిపోయిన డ్రైవర్, ఆమె వద్ద ఉన్న రూ. 60,000 నగదు గల బ్యాగును లాక్కొని అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం బాధితురాలు శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

# తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణలో స్థానికత (లోకల్ స్టేటస్) అర్హత సాధించడానికి నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాస నిబంధన తప్పనిసరి అని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. ఈ నిబంధన ఏకపక్షంగా ఉందంటూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ, రాష్ట్రపతి ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. జెల్లా అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పి.ఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్ల పాటు తెలంగాణలో విద్యాభ్యాసం చేసి ఉండాలన్న నిబంధనను పిటిషనర్ సవాల్ చేశారు. అయితే, ఈ వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సంబంధిత జీవోను సమర్థించింది. ఎంబీబీఎస్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు స్థానిక రిజర్వేషన్ పొందాలంటే, విద్యార్థి క్వాలిఫైయింగ్ పరీక్షకు ముందు కనీసం నాలుగేళ్ల పాటు తెలంగాణలోనే చదివి ఉండాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం వెలువరించిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, దానిని న్యాయస్థానం పునరుద్ఘాటించింది. ఈ తీర్పుతో తెలంగాణలో స్థానికతకు సంబంధించిన నిబంధనలపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడినట్లయింది. నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాసం అనే నిబంధన చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతుందని, దీనిని కచ్చితంగా పాటించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# ఎల్ నినో ఎఫెక్ట్: తెలంగాణలో భగ్గుమంటున్న ఎండలు

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతున్నాయి. ఎల్ నినో ప్రభావం కారణంగా పగటి ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీల మేర ఎక్కువగా రికార్డవుతున్నాయి. ఫలితంగా రాష్ట్ర ప్రజలు అకాల వేడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో గరిష్ఠంగా 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇది సాధారణం కంటే 4 డిగ్రీలు అధికం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 34 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు కాగా, హైదరాబాద్‌లో సాధారణ ఉష్ణోగ్రత 31.8 డిగ్రీలకు బదులుగా ప్రస్తుతం 34 డిగ్రీలుగా నమోదవుతోంది. ఎల్ నినో ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 2 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# టీజీపీఎస్సీ కీలక ప్రకటన.. పలు ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల

**మొదటిపేజీ తరువాయి..** షెడ్యూల్ ప్రకారం, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) పరిధిలోని అసిస్టెంట్ సైంటిస్ట్ పోస్టులకు అక్టోబర్ 24న, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులకు అక్టోబర్ 26న పరీక్షలు నిర్వహించనున్నారు. అదేవిధంగా, ఆర్ అండ్ బీ శాఖలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) పోస్టులకు నవంబర్ 6, 7 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. పాఠశాల విద్యాశాఖకు చెందిన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీఈవో), గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్–1 పోస్టుల భర్తీకి నవంబర్ 12, 13 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయని టీజీపీఎస్సీ వెల్లడించింది. ఈ షెడ్యూల్ విడుదలవడంతో అభ్యర్థులు తమ ప్రిపరేషన్‌ను వేగవంతం చేసేందుకు సిద్ధమవుతున్నారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు.

# మనుషులకు ప్రాణాంతకం.. కీలక గడ్డిమందుపై కేంద్రం నిషేధం

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన కలుపు సంహారకాల్లో (హెర్బిసైడ్) ఒకటైన పారాక్వాట్ డైక్లోరైడ్‌పై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. మానవులు, మూగజీవాల ఆరోగ్యానికి ఇది తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందని నిపుణుల కమిటీ నిర్ధారించడంతో ఈ కీలక నిర్ణయం వెలువడింది. ఈ మేరకు జారీ చేసిన నోటిఫికేషన్ తక్షణమే అమల్లోకి వస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో పారాక్వాట్‌ను నియంత్రించిన సుమారు 70 దేశాల జాబితాలో భారత్ కూడా చేరినట్లయింది. ఇన్సెక్టిసైడ్స్ యాక్ట్, 1968 నిబంధనల ప్రకారం, నిపుణుల కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీల సిఫార్సుల మేరకు ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. తాజా ఆదేశాల ప్రకారం పారాక్వాట్ డైక్లోరైడ్‌కు సంబంధించిన కొత్త రిజిస్ట్రేషన్లను తక్షణమే నిలిపివేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను కూడా రద్దు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. సదరు సర్టిఫికెట్లను వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలని, ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ నిషేధాజ్ఞలను పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు దిశానిర్దేశం చేసింది. పారాక్వాట్ డైక్లోరైడ్ అత్యంత విషపూరితమైన రసాయనం. దీనిని స్వల్ప మోతాదులో తీసుకున్నా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉంది. దీనికి నిర్దిష్టమైన విరుగుడు లేకపోవడం వైద్య రంగలో పెను ఆందోళన కలిగించే అంశం. ఈ రసాయనం ప్రధానంగా ఊపిరితిత్తులు, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపి, 'పల్మనరీ ఫైబ్రోసిస్' వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తుంది. ఈ కలుపు సంహారకంపై నిషేధం విధించాలని శాస్త్రవేత్తలు, వైద్య నిపుణులు, పర్యావరణవేత్తలు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం, దేశంలో 2024లో పురుగుల మందుల కారణంగా సుమారు 34,000 మంది మరణించారు. ఈ తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం, ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

# పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు లో అనాశక్తి

**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు పట్టభద్రులు ఉపాధ్యాయులు అనాశక్తిని అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకసారి ఎన్నికలలో ఓటరుగా నమోదు చేసుకున్నప్పుడు తిరిగి మళ్లీ ప్రతిసారి ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటరుగా నమోదు చేసుకోవడం ఏమని విమర్శిస్తున్నారు. ఒకసారి నమోదు చేసుకుంటే వర్తించదా ? తిరిగి ప్రతిసారి నమోదు చేసుకోవడం ఏమిటని మేధావుల నుంచి ప్రముఖుల నుంచి విజ్ఞప్తి మొదలవుతున్నాయి. ఒకసారి ఓటర్ గా నమోదు చేసుకుంటే ఆ డిగ్రీ పనికి రాదా ఏంటి జీవితకాలం అదే ఉంటుంది గా మారిపోదుగా అనే వాదనలు ఎక్కువవుతున్నాయి. ఒకసారి చేసుకుంటే చివరి వరకు కొనసాగే విధంగా ఉంచాలి. ప్రతిసారి ఎమ్మెల్సీలకు ఎన్నికలకు నియమ నిబంధనలు ఏంటని కొందరి పట్టభద్రులు ఉపాధ్యాయుల నుండి విమర్శలు వెల్లి వెతుకుతున్నాయి. దీని మూలంగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు స్వసిద్ధంగా ముందుకు వచ్చేందుకు అనాసక్తి చూపుతున్నారు. సాధారణ ఎన్నికల లాగానే ఓటరుగా గుర్తింపు పొందిన విధంగా ఈ ఎన్నికలను నిర్వహించాలని చాలామంది కోరుతున్నారు. ఎవరైనా చొరవ తీసుకొని ముందుకు వచ్చి ఆయా సంఘాలు ఆయా అభ్యర్థులు చేర్పించేందుకు ఎందుకు వస్తే తప్ప ఎవరు స్వచ్ఛందంగా రానీ పరిస్థితి నెలకొంటున్నాయి. దీనివల్ల మాకు ఒరిగేది ఏంటి అని అవి పార్టీ ఉపాధ్యాయ సంఘాలకి ఉపయుక్తంగా ఉంటాయని తప్ప ప్రయోజనం ఏమిటి అని కొందరి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఒకసారి నమోదు చేసుకుంటే అది కొనసాగించాలని వాదనలు బలంగా వినిపిస్తున్నారు. ఓటర్ గా పోటీ చేసే అభ్యర్థులు భార్య అనుచరులు తర్వాత తీసుకుంటే తప్ప ఓటర్ నమోదు ఎక్కువ అవుతాయి లేదా మందగిస్తాయని విశ్లేషకులు అభిప్రాయం ఏం ఈ పది రోజుల్లో తెలిసిపోతుంది. వేచి చూద్దాం. ఆయా పార్టీలు ఆ సంఘాలు ఎంతవరకు ఓటర్లను చైతన్య పరుస్తారు చూడాల్సి ఉంటుంది మరి.

# మిలటరీలో చేరే యువతకు శిక్షణ కార్యక్రమం



**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** ఖమ్మం ఎస్ ఆర్ ఎన్ బి జి ఎన్ ఆర్ కళాశాలలో మిలటరీలో చేరే అభ్యర్థుల శిక్షణ విస్తృతంగా కొనసాగుతున్నాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 200 పైగా అభ్యర్థులు శిక్షణను పొందుతున్నారు. వివిధ అకాడమీకి చెందిన వారు శిక్షణ ఇచ్చి మిలిటరీల్లో ఉత్తీర్ణత సాధించేందుకు అకుంఠిత దీక్షతో వివిధ రీతులలో శిక్షణ ను తర్ఫీదును ఇస్తున్నారు. రన్నింగ్, వ్యాయామ, మెడిటేషన్ తో పాటు రోపుల ద్వారా క్లైంబింగ్ శిక్షణ ఇస్తున్నారు. ఉదయం సాయంత్రం కొన్ని గంటల పాటు గత రెండు నెలల నుంచి శిక్షణ ఇస్తారు. నవంబర్లో ఆర్మీ ఎంపికలు జరుగుతాయి శిక్షణ పొందే అభ్యర్థులు తెలిపారు. వసతి తో పాటు భోజన సౌకర్యం అకాడమీ వారే సమకూర్చున్నారని తెలిపారు. నిత్యం ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ గ్రౌండ్లో శిక్షణ పొందే అభ్యర్థులతో రద్దీగా ఆహ్లాదకరంగా ఉంటున్నాయి. ఎవరి అదృష్టం ఏ విధంగా ఉందో మిలటరీ వారు నిర్వహించే పోటీలలో తెలియాల్సి ఉంటుంది. దేశ సేవ కోసం మిలిటరీలో చేరేందుకు ఉత్సాహం చెబుతున్న యువత ను స్వాగతిద్దాం. మరింత మంది యువత దేశ సేవలో దేశ రక్షణలో పాలుపంచుకునేందుకు సంసిద్ధమవుతారని ఆశిద్దాం.

# యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు నడవాలి : ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మద్దోజు శ్రవణ్ కుమార్

**ఖమ్మం, కొణిజర్ల, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :**
స్థానిక కొణిజర్ల మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమైక్య మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు మద్దోజు శ్రావణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ నేటి యువత భగత్సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆనాడు రవి అస్తమించని బ్రిటి సామ్రాజ్యాన్ని ఒక వేళతో తీసివేసిన నువ్వు ను నూగు మీసాల విప్లవ వీరుడు భారతదేశ జ్యోతి భగత్ సింగ్ చేసిన పోరాటాలు స్ఫూర్తిగా తీసుకొని నేడు భారతదేశంలో మతాల కులాల మధ్య చిచ్చురేగుతున్న మతోన్మాదులపై అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతపై చేస్తున్న నిర్వీర్యమైన చర్యలకు పోరాటం సాగించాల్సిన అవసరం ఉందన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ఆనాడు తెలంగాణ ఉద్యమాన్ని నడిపి తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా అయితే నీళ్లు విధులు నియామకాల కోసం పోరాటం జరిగిందో నియామకాలు ఖాళీగా ఉన్నా కూడా పత్తి చేసే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం చేసే పరిసితి లేదు అందుకనే కేంద్రం ఒకవైపు ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తున్నాయి మరోవైపు ఖాళీగా



ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయకుండా కుల మతాల మధ్య గొడవలు పెట్టు పద్ధతి కేంద్ర ప్రభుత్వం చేస్తుంది వీటన్నిటిని భగత్ సింగ్ ఆశయ సాధనకు ముందుకు నడిపించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తుప్పతి కౌశిక్, తుప్పతి బిరయ్య, రామకృష్ణ, సతీష్, శ్రీను, వేణు తదితరులు పాల్గొన్నారు.

# మానవతావాది గుర్రం జాషువా





**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** తెలుగు సాహిత్యంలో సామాజిక అసమానతలను రూపుమాపేందుకు మానవతావాద ధృక్పథంతో రచనల చేసిన మహాకవి గా జాషువా నిలిచారని కవి, విమర్శకులు అధ్యాపకులు ఐనాల సైదులు అన్నారు. సోమవారం ఎస్ఆర్ అండ్ బిజి ఎన్ఆర్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో విభాగాధిపతి డాక్టర్ పి.రవి కుమార్ అధ్యక్షతన జాషువా 131వజయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి జయంతి నివాళులు అర్పించిన అనంతరం జాషువా సాహిత్యం–సమకాలీనత అనే అంశంపై విస్తృతోపన్యాసం చేశారు. సామాజిక చింతన, సంఘర్షణ, ప్రశ్నించే తత్వం జాషువా రచనల్లో ఉంటుందని వెల్లడించారు.విశ్వంలో ఆకలి ఉన్నంత వరకు వారి సాహిత్యానికి సమకాలీనత ఉంటుందన్నారు. కార్యక్రమంలో సైన్స్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ నరసమ్మ, విభాగ అధ్యాపకులు డాక్టర్ జె.అనురాధ, ఆర్.కోటమ్మ,డాక్టర్ ఐ.కిరణ్ కుమార్,డాక్టర్ కె.కార్తీక్, డాక్టర్ ఎం.వి.రమణ , వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నున్నా మాధవరావు మృతి పట్ల ఎంపీ రవిచంద్ర సంతాపం

**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :**
ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ప్రముఖ కార్మిక నాయకుడు నున్నా మాధవరావు అకాల మరణం పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వ్యవసాయ మార్కెట్లో ఎడ్లబండ్ల ముఠాకు కార్మిక నాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగిన నున్నా మాధవరావు కార్మిక పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. ఎడ్ల బండ్ల స్థానంలో ట్రాలీ ఆటోలు వచ్చినా, ఆయన కార్మికుల పక్షం వీడ లేదని, నిరంతరం వారి సమస్యల పరిష్కారం కోసమే కృషి చేశారని ఎంపీ రవిచంద్ర నివాళులర్పించారు. అందరి అభిమానాలు చూరగొన్న మాధవరావు హఠాన్మరణం కార్మిక వర్గానికి తీరని లోటని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు, మార్కెట్ కార్మికులకు ఎంపీ రవిచంద్ర తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను తక్షణమే బర్తరఫ్ చేయాలి

- **మైనార్టీలపై దాడులను ఖండిస్తూ ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన**




**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని, వెంటనే అరెస్టు చేయాలని, ముస్లిం మైనార్టీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ సోమవారం స్థానిక గిరి ప్రసాద్ భవన్ నుంచి నూతన బస్టాండ్ వరకు నిరసన ప్రదర్శన ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తంజీమ్ ఇన్సాఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మహమ్మద్ సలాం మాట్లాడుతూ ఈరోజు దేశంలో బిజెపి ఓట్ చోరీ చేసి అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వాలను తీసుకువచ్చిందని జ్ఞానేష్ కుమార్ ఎన్నికల కమిషనర్ ప్రధాన బాధ్యత వహిస్తూ బిజెపి తొత్తు లాగా మారి దేశాన్ని ద్రోహం చేశారని తెలిపారు. మోడీ అమిత్షాలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దేశం దృష్టి మళ్లించడం కోసం బిజెపి పాలక రాష్ట్రాలలో మసీదులు కూల్చివేగా, కబ్రిస్తానులను కూల్చివేత ముస్లింలపై దాడులు వెంటనే ఆపాలని ఎన్ఆర్సి యుసిసి లవ్ జిహాద్ అనే చట్టాలను తీసుకువచ్చి వేధిస్తున్నారని ఇదంతా కూడా ఓటు చోరీలో భాగమే అని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే సైదా, నాయకులు ఎస్కే చానా, శానిటరీ తుమ్మలగడ్డ యాకూబ్, కే రహిమాన్, ఎండి మజీద్, ఖాదర్, మహబూబ్ అలీ, సైదా,బేగం, ముజామిల్, అబూబకర్, డాక్టర్ పాషా, మస్తాన్, కరీం, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

# జాషువా స్ఫూర్తితో సాంస్కృతిక సామాజిక పోరాటాలను చేపట్టాలి

- **కెవిపిఎస్ ఆధ్వర్యంలో జాషువా 131వ జయంతి వేడుకలు**

**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :**
గుర్రం జాషువా స్ఫూర్తితో ఆర్ఎస్ఎస్, బీజేపీ మనువాద భావజాలాలకు వ్యతిరేకంగా సాంస్కృతిక సామాజిక పోరాటాలను విస్తృతంగా చేపట్టాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు.సోమవారంన స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ లోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ విప్లవ కవి గుర్రం జాషువా 131వ జయంతి సందర్భంగా వారు పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ సనాతన ధర్మం పేరుతో సామాజిక అణచివేతతో పాటు ఆర్థిక దోపిడీని వేల సంవత్సరాల పాటు కొనసాగిందని, నేటి పాలకులు కూడా దానిని పెంచేవిధంగా యథేచ్ఛగా తమ మనువాద ఎజెండాను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తున్నారని వారు విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడ లేని కులం



యొక్క దుర్మార్గాన్ని తన కవితా రచనల ద్వారా జాషువా తీవ్రంగా కృషి చేశారని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బివికే మేనేజర్ వై శ్రీనివాసరావు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, నగర నాయకులు ఎస్ కె సైదులు భాయ్, చెరుకుపల్లి వీరభద్రం, జి శాంతయ్య, ప్రజా సంఘాల నాయకులు బి మధు, వి సదానందం, జె వెంకన్న బాబు, భారతమ్మ, పగడాల నాగేశ్వరరావు, ఇ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగున్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ



**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** వివిధ పోలీస్ స్టేషన్ లలో కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగున్నతి పొందిన 2000 బ్యాచ్ చెందిన 13 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. మహబూబాబాద్ జిల్లా కు ఆరుగురు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఏడుగురు బదిలీపై వెళ్ళనున్నారు.

**ఉద్యోగున్నతి పొందిన వారిలో**
టి.శ్రీనివాసరావు,
కె శ్రీనివాస్, ఎం. రవి కుమార్,
కె. ముత్తయ్య,టి.వడ్డే కిషోర్,
ఎన్ కరుణాకర్,
రావు, ఎం. నవజీవన్ కుమార్,
డి. సుశీల్ కుమార్,
డి.ఆలు,డి.శ్రీనివాసరావు,
జి. రవి కుమార్,
ఎం. సీతారామ రాజు,
జె.సర్దార్ సింగ్ లు ఉన్నారు.

## 150 సం.ల ఒంగోలు గీతానికి చిన్మయి నృత్యాభినయం

**ఒంగోలు, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** ఒంగోలు నగర 150 సంవత్సరాల వేడుకల సందర్భంగా పట్టణ ఖ్యాతిని చాటుతూ ప్రముఖ రచయిత జంధ్యం రాధా రమణ గుప్తా రచించిన ప్రత్యేక గీతానికి చిన్నారి చిన్మయి చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన సోషల్ మీడియాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. గుంటూరు రుద్ర కళాక్షేత్రం నిర్వాహకులు, నృత్య గురువు మాచిరాజు రాజేష్ పర్యవేక్షణలో చిన్మయి అద్భుత అభినయంతో రసజ్ఞులను మురిపించింది.చిన్నారి ప్రదర్శన పట్ల ఆమె తల్లిదండ్రులు నువ్వల వీరేంద్రబాబు, సురేఖ సంతోషం వ్యక్తం చేశారు. ఒంగోలు విశిష్టతను తెలిపే అద్భుతమైన గీతాన్ని అందించిన జంధ్యం రాధా రమణ గుప్తాకు, చిన్నారికి శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దిన నృత్య గురువు మాచిరాజు రాజేష్‌కు వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ — "మన సంస్కృతి, సంప్రదాయాలు మరియు శాస్త్రీయ నృత్య కళలను చిన్నతనం నుంచే పిల్లలకు అలవాటు చేయాలి. అప్పుడే మన ప్రాచీన విజ్ఞాన సంపదను, గొప్ప వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించినవారమవుతాం" అని పేర్కొన్నారు.

## ఖమ్మంలో కదం త్రొక్కిన వేలాది రైతుకూలీలు

- **అరుణపతాకాల ఎర్ర సముద్రమైన ఖమ్మం ఖిల్లా**





**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** ఏఐకేయంయస్ 4వజాతీయమహాసభల సందర్భంగా సోమవారం ఖమ్మం పుర వీదులు ఎరుపు మయం అ య్యాయి. ఉ భ య తెలుగు రాష్ట్రలు, తమిళ నాడు, ఒరిస్సా, బీహార్, ప ంజాబ్, ఝార ండ్, ప శ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుండి వచ్చిన మహాసభలు ప్రతినిధులు, రైతుకూలీ లు ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రద ర్శన స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుండి మోదలై ఎర్రజెండాలు చేతబట్టి మయూరి సెంటర్, అంబేద్కర్ సెంట ర్, ఇ ల్లెందుక్రాస్ రోడ్ మీదుగా బహిరంగ సభాస్థలి యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల కు చేరుకోవడానికి గంటన్నర సమయం పట్టింది.ప్రదర్శన అగ్రభాగాన కొమ్ము కళాకారులు, గిరిజన కళాకారులు, బంజారా కళాకారులు,డబ్బు,కోలాటం బృందాల కళాప్రదర్శనలు ఆకట్టు కానున్నాయి.ఈప్రదర్శనకు వివిధ రాష్ట్రాల జిల్లా రైతుకూలీ సంఘం నాయకులు నాయకత్వం వహించారు.ఏఐకెయంయస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య,ప్రదానం కార్యదర్శి అశీస్ మిట్టాల్,వెస్టుబెంగాల్ సుజయ్ ఝు, ఒరిస్సా నేత బాలచందర్ షడంగి, ఆంధ్రప్రదేశ్ నాయకులు సుధాకర్,చిట్టి పాటి వెంకటేశ్వర్లు, పంజాబ్ నిర్ణయంతో సింగ్, తెలంగాణా నుండి మండల వెంకన్న,వి.కోటేశ్వరరావు,బిక్షం,, దుర్గాప్రసాద్,గౌని ఐలయ్య,జెవిచలపతి రావు,బండారి ఐలయ్య ,ఆహ్వానసంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ యంయఫ్ గోపినాథ్,టి.వేణుతదితరులు నాయకత్వం వహించారు.ప్రదర్శన ఆసాంతం పట్టణ ప్రజలను ఆకట్టుకొంది.ప్రదర్శన ముందు కళా బృందాల ప్రదర్శన పట్టణ ప్రజలు ఆసక్తికరం గా లకించారు.

## హక్కుల సాధన కోసం మైనార్టీలు ఐక్యంగా పోరాడాలి : సిపిఐ నేత మహమ్మద్ సలాం

**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** ముస్లిం మైనార్టీలు తమ హక్కుల సాధన కోసం జరుగుతున్న అణిచివేతకు వ్యతిరేకంగా మైనార్టీలు ఐక్యంగా పోరాడాలని తంజీమ్ ఇన్సాఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మహమ్మద్ సలాం పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో ఇన్సాఫ్ జనరల్ బాడీ సమావేశం ఎస్కే సైదా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సలాం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీలను అణిచివేస్తున్నారు ఓట్ బ్యాంకు రాజకీయాల కోసం బలి పశువులను చేస్తున్నారని, ఇచ్చిన హామీలను కాలరాస్తూ ముస్లిం మైనార్టీలకు సలాం తీవ్రంగా విమర్శించారు. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ రిజర్వేషన్లను ఉపాధి అవకాశాలు ఏమాత్రం అమలు చేయలేదాని విద్యా వైద్యం ముస్లిం వాడల అభివృద్ధి పూర్తిగా గాలికి వదిలేసిందని కేవలం నామ్కే వాస్తు కే బోర్డులు పెట్టుకొని నడిపిస్తున్నారని సలాం తీవ్రంగా విమర్శించారు. అందుకోసమే ముస్లిం మైనార్టీల హక్కుల కోసం వాళ్ళ అభివృద్ధి కోసం ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉందని సలాం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు నిజాంపేట యాకూబ్, ఎండి మజీద్, అబూబకర్, ఎండి రహిమాన్, ముజామిల్, ముజ్జు, అమీర్, హంస, సైదా, బేగం, నాజియా, ఎస్కే బేగం, ఖరీం, కాజా తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎన్ ఎం ఎంఎస్ స్టడీ మెటీరియల్ పుస్తకావిష్కరణ, పంపిణీ

**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రుపాలెం నందుటిఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండలం కమిటీ ఆధ్వర్యంలో, పూర్వ యుటిఎఫ్ ఎమ్మెల్సీ కె. ఎస్.లక్ష్మణ్ రావు అందజేసిన ఎన్ ఎం ఎం ఎస్ అధ్యయన సామగ్రిని ఆవిష్కరించి అనంతరం ఎర్రుపాలెం మండలాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతూ ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి బి మురళీమోహన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రుపాలెం హెచ్ఎం జీవీ నాగరాజు, టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షలో విజయం సాధించేందుకు ఈ అధ్యయన సామగ్రి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఎన్ ఎం ఎం ఎస్ స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించిన విద్యార్థులకు 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం రూ 12,000 చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షపై అవగాహన కల్పించడంతో పాటు, పరీక్షకు సమర్థవంతంగా సిద్ధమయ్యేందుకు అవసరమైన అత్యంత విలువైన సమాచారాన్ని, అభ్యసన అంశాలను పొందుపరిచి రూపొందించిన ఈ అధ్యయన సామగ్రిని అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వారి విద్యాభివృద్ధికి ఉపయోగపడే విధంగా విలువైన అధ్యయన సామగ్రిని అందించిన పూర్వ యుటిఎఫ్ ఎమ్మెల్సీ కె. ఎస్.లక్ష్మణ్ రావు కి, టిఎస్ యుటిఎఫ్ నాయకులు ముఖ్య అతిథులు ఉపాధ్యాయులు, విద్యార్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బరామరాజు, సత్యనారాయణ, నాగరాజు, శైలజ కుమారి, రత్నకుమారి, సోమలక్ష్మి , రాజు, ఎం రవికుమార్, కొట్టే శ్రీను, షాజహాన్, నందిని తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు వడ్డె నాగయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

- **సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజాపంథా) సీనియర్ నాయకులు వడ్డే నాగయ్య నిస్వార్ధంగా, విప్లవ కమ్యూనిస్టు భావజాలంతో,పేద ప్రజల కోసం తన శక్తివంచన లేకుండా పాటుపడిన గొప్ప ఆదర్శ నాయకుడని పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు కొనియాడారు. సోమవారం ఖమ్మంలో, హరిత గార్డెన్స్ లో వడ్డే నాగయ్య సంతాప సభను పార్టీ డివిజన కమిటీ ఆధ్వర్యంలోజిల్లానాయకురాలు సిహెచ్ శిరోమణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సభకు హాజరైన బంధువులు, పార్టీ శ్రేణులు, నాయకులు వడ్డే నాగయ్యకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పో టు రంగారావు ప్రసంగిస్తూ, వడ్డే నాగయ్య ప్రజలను ప్రేమించాడని, వారి కష్టసుఖాలలో పాలుపంచుకున్నాడని వారికి ఏ సమస్య వచ్చినా ఆప్తుడుగా ఉండి పరిష్కారం చేయడంలో ముందుభాగాల నిలిచాడని ఆయన కొనియాడారు, రఘునాధపాలెం,కొనిజర్ల మండలంలో పేద ప్రజలు కొట్టుకున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పేద ప్రజలు నివసించడానికి కొత్త గ్రామాలను పార్టీ ఆధ్వర్యంలో నిర్మించారని, పార్టీ నాయకులు పొట్లపల్లి శ్రీశైలం, వల్లూరు వెంకయ్యలతో కలిసి పార్టీ అభివృద్ధి కోసం, ప్రజల బాగు కోసం కృషి చేసిన మహనీయుడని ఆయన అన్నారు. సారా వ్యతిరేక ఉద్యమంలో సారాను బంద్ పెట్టాలని పోరాటం చేసిన మహిళలను పోలీసులు గ్రామ నడి వీధిలో నిలబెట్టి, నిర్బంధించి, అవమానపరిచారని, భయపడకుండా, ఎంతో ధైర్యంతో మహిళలను చైతన్యపరిచి, పోలీసు ఆగడాలను, అరాచకాలను ఎదిరించి, ఊరిని, ప్రజలను కాపాడుకున్న గొప్ప నాయకుడని ఆయన అన్నారు. 1970నుండి విప్లవ కమ్యూనిస్టు పార్టీని గ్రామంలో నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తూ పార్టీని నిలబెట్టకు కృషి చేశారని, ఎమర్జెన్సీ కాలంలో ఆ తర్వాత కూడా రహస్య కామ్రేడ్లకు షెల్టర్ గా వేపకుంట్ల గ్రామాన్ని తయారు చేశారని, తన ఇల్లును కూడా విప్లవకారులకు ఆశ్రయంగా బలిసినాడని నిర్బంధ




ఉన్నప్పటికీ బెదరకుండా ఆటు కోట్లు వచ్చిన ఎదుర్కొని పార్టీ క్రమశిక్షణ పాటించిన మహనీయులని ఆయన అన్నారు. సరియైన విధానాలు అనుసరిస్తూ, ప్రతినిత్యం న్యూస్ పేపర్లు చదివి రచ్చబండ చర్చలు దేశ పరిణామాలు రాజకీయ విశ్లేషణ చేసి పార్టీ విధానాలు ఆర్గ్యుమెంట్ చేసే వాడని,మంచి క్రమశిక్షణ, నిబద్ధతకలిగి,నిజాయితీగా ఉండేవాడని, నమ్మిన సిద్ధాంతం పట్ల, నాయకుల పట్ల అచంచల విశ్వాసంతో ఉన్న కమ్యూనిస్టు విప్లవ నాయకుడని, గ్రామంలో విద్య అభివృద్ధి కోసం, ఆలేర్ల వ్యవసాయ కూలీల వేతనాల పెంపుదల కోసం రైతాంగ పంటలకు గిట్టుబాటు ధరల కోసం,తునికాకు రేట్ల పెంపుదల కోసం, భూపోరాటాలు చేసి, పేద ప్రజలకు భూములు పంచడానికి కృషిచేసిన ప్రజల మనిషనీ అయన అన్నారు. 1981 నుండి 88 వరకు వేపకుంట్ల గ్రామానికి ఉప సర్పంచిగా, ఉండి చెరువుకొమ్ము తండా వేపకుంట్ల ఎస్సీ బీసీ కాలనీలకు విద్యుత్, రోడ్లు సౌకర్యాల కోసం అధికారుల వెంటబడి పరిష్కారం కోసం కృషి చేశాడని ఆయన అన్నారు. పార్టీ నాయకులు అమరులు రాయల సుభాష్ చంద్రబోస్, శ్రీశైలం, ధర్మన్న, ఎల్లన్న, రాయల నాగేశ్వరరావు తదితరుల సహచర్యంతో పేద ప్రజలను అమితంగా ప్రేమించి వారికోసం నిలబడిన విశాల హృదయం కలిగిన మనిషిని ఆయన అన్నారు. నేడు దేశంలో రాష్ట్రంలో పాలకులుగా ఉన్నవారు ప్రజల మీద అనేక రకాలుగా భారాలను మోపి ఇబ్బందులు పాలు చేస్తున్నారని పేద ప్రజలు మరింత పేదలుగా మారిపోతున్నారని, ప్రజలు చీలిపోకుండా ఐక్యంగా ఉండే ప్రభుత్వాల తప్పుడు విధానాలపై పోరాటాలు చేసి ఓడించాలని కోరారు. ఎన్నికల కమిషనర్



జ్ఞానేశ్వర్ ఓట్ల చోరీ చేసి లక్షలాదిమంది యువతి యువకుల ఓట్లను గల్లంతు చేశాడని ఆయనను తొలగించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అన్ని రంగాలను తన చేతిలోకి తీసుకొని, తమ అధికారాన్ని కాపాడుకోవటం కోసం దుర్వినియోగం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యంగా అదాని,అంబానీలను వెంటబెట్టుకొని దేశ సంపదను వారి చేతుల్లో పెడుతున్నారని ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ సంతాప సభలో సర్పంచ్ ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పూసులూరి నరేందర్,కవి ఎన్ తిరుమల్,పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి సివై పుల్లయ్య, పార్టీ జిల్లా నాయకులు జిరామయ్య,ఆవుల అశోక్, ఆర్ శివలింగం,మలీదు నాగేశ్వరరావు,ఖమ్మం డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ, బందెల వెంకయ్య, తిమ్మిడి డి హనుమంతరావు, కమ్మకోమటి నాగేశ్వరరావు, కె శ్రీనివాస్,పి శోభ,పోలిశెట్టిగూడెం మాజీ సర్పంచ్ రామయ్య,చావా రాము, కోయిని వెంకన్న,పార్టీ మండల కార్యదర్శి కేలోత్ లక్ష్మణ్, మేక రామనాథం,కురాకుల నరసయ్య, జాలాది లెనిన్, నాగయ్య అల్లుడు గుర్రం రవీంద్రరావు, కుమారులు వడ్డే రామారావు,వడ్డే వీరభద్రం, భార్య అనసూర్యమ్మ, ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా జర్నలిస్టులు రాం నా రాయణ, ఏనుగు వెంకటేశ్వరావు, నర్వనేని వెంకటావు, యెగినాటి మాధవరావు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, పోటు శ్రీనివాసరావు, నామా పురుషోత్తం, అప్పారావు, కె గణేష్, తుమ్మలపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# కపిల్ చిట్‌ఫండ్ లో అంతా మోసం..?

- చిట్టీ కట్టినా.. చెల్లింపు కోసం కన్నీళ్లే
- పాట పాడి 16 నెలలు గడిచినా రూ.7 లక్షలు అందని వేదన
- అధిక పెనాల్టీలు, కొర్రీల పేరుతో కాలయాపన చేస్తున్నారంటూ బాధితుడు అర్వపల్లి రామ్మోహన్ రావు అండ్ రేవంత్ ఆరోపణ




**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** "అవసరానికి ఆదుకుంటుంది. కష్టకాలంలో ఆసరాగా నిలుస్తుంది" అనే నమ్మకంతో చెమటోడ్చి సంపాదించిన కష్టార్జితాన్ని కపిల్ చిట్‌ఫండ్ లో దాచుకుంటే, చివరకు ఆ కుటుంబానికి గుండెకోతే మిగిలింది. ఆపదలో ఆదుకోవాల్సిన డబ్బుల కోసం నెలల తరబడి కాళ్ళరిగేలా తిరిగినా ఫలితం లేకపోవడమే కాకుండా, రకరకాల కొర్రీలు పెడుతూ మానసిక వేదనకు గురిచేస్తున్నారని ఇల్లందుకు చెందిన అర్వపల్లి రామ్మోహన్రావు, రేవంత్ కన్నీటి పర్యంతమయ్యారు. సోమవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు రామ్మోహన్రావు తన ఆవేదనను వెలిబుచ్చారు. కపిల్ చిట్ ఫండ్ ఇల్లందు బ్రాంచ్ లో రూ. 15 లక్షల విలువైన రెండు చిట్టీలు వేసి, క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తూ వచ్చామని తెలిపారు. అయితే, ఒకసారి బ్రాంచ్ మేనేజర్ కి కట్టిన డబ్బులను సంస్థ ఖాతాలో జమ చేయకుండా కాలయాపన చేసి, తిరిగి తనపైనే భారీగా పెనాల్టీ విధించారని వాపోయారు. ఈ అన్యాయాన్ని గట్టిగా నిలదీసినందుకు, తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఇల్లందు బ్రాంచ్ నుండి ఖమ్మం బ్రాంచ్ కు మార్చేసి, తనకు తెలియకుండానే మరో ఇద్దరిని షూరిటీలుగా చేర్చుకున్నారని ఆరోపించారు. అంతటితో ఆగకుండా, తను పాడని మరో చిట్టీ నుండి పాడిన చిట్టీకి డబ్బును అనధికారికంగా బదిలీ చేశారని, ఖాళీ కాగితాలపై నోటీసుల పేరుతో నాటకమాడుతూ మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిట్టీ పాడి 16 నెలలు గడుస్తున్నా, రావాల్సిన రూ. 7 లక్షల పైకాన్ని (వడ్డీతో సహా) చెల్లించకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని కన్నీరు మున్నీరయ్యారు. కపిల్ చిట్ ఫండ్ యాజమాన్యం తీరుపై ఇప్పటికే చిట్ రిజిస్ట్రార్, జిల్లా రిజిస్ట్రార్, ఐజీ, డిఐజీ లకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి, తనకు రావాల్సిన డబ్బులను వడ్డీతో సహా ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు. తక్షణమే న్యాయం జరగకపోతే, కపిల్ చిట్ ఫండ్ వల్ల నష్టపోయిన మిగతా బాధితులను, తమ కుటుంబ సభ్యులను కలుపుకొని ఖమ్మం చిట్ ఫండ్ కార్యాలయం ఎదుట మహా ధర్నా చేపడతామని హెచ్చరించారు.

# సర్ పై భగ్గుమన్న అధికార పక్షం

- ఓట్ల చోరీకి నిరసనగా ఖమ్మం ధర్నా చౌక్‌లో కాంగ్రెస్ మహా ధర్నా
- సీఈసీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం
- రాజీనామాకు డిమాండ్






**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** ఏఐసీసీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు సోమవారం ఖమ్మం ధర్నా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ మహా ధర్నా నిర్వహించింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తీరుపై నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఈ మేరకు అధికారులకు మెమొరాండం సమర్పించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కొత్త సీతారాములు, దొబ్బల సౌజన్య, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్, అసిఫ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్, నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా ఈ ధర్నా చేపట్టినట్లు తెలిపారు.ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించరాదని, ప్రతి అభ్యంతర దరఖాస్తును సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలిచేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలని అన్నారు.రాహుల్ గాంధీని భావి భారత ప్రధానిగా చూడటానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ పిలుపు మేరకు క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్,ఆత్మ కమిటీ చైర్మన్లు మట్టూరి వేంకటేశ్వరరావు, దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు, కర్నాటి కోటేశ్వరరావు, మార్కెట్ చైర్మన్లు వెన్నుపూసల సీతారాములు,మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,దుద్దుకూరి వేంకటేశ్వరరావు,మిక్కిలినేని మంజుల నరేంద్ర, లకవత్ సైదులు నాయక్, ముక్తార్,కమర్తపు మురళి,పల్లెబోయిన భారతి చంద్రం,పైడిపల్లి సత్యనారాయణ, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, ఖాజా మురళి, ఏలూరి రవికుమార్ ఏలూరి రవికుమార్ మరియు డివిజన్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు , బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,ప్రజాస్వామిక వాదులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేసిన శ్రేణులు అందరికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# అక్టోబర్ రెండున టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆందోళన

**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, సంక్షేమ పథకాల సాధన కోసం గాంధీ జయంతి రోజున జిల్లా పరిషత్ కార్యాలయం -ఎదుట శాంతియుత ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు -వెంకటేశ్వరరావు, మైసా పాపారావు లు తెలిపారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పట్ల ప్రభుత్వం నాన్చివేత ధోరణిని అవలంభిస్తుందని -మండల, జిల్లా కేంద్రాల్లో ఇండ్ల స్థలాల కేటాయింపు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టినట్లు వారు తెలిపారు. న్యాయస్థానాల పేరుతో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డును ఇవ్వాలని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) డిమాండ్ చేస్తుందని వారు తెలిపారు. రోజు రోజుకు జర్నలిస్టుల హక్కులు హరించబడుతున్నాయని వారు ఆరోపించారు. జర్నలిస్టుల సంక్షేమం మండల కేంద్రాలు సహా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలాల పంపిణీ, హెల్త్ కార్డులు ఇతర -జర్నలిస్టుల సమస్యలపై జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని వెంకటేశ్వరరావు, పాపారావు లు విజ్ఞప్తి చేశారు.

# పాఠశాలలకు 3.40 లక్షలతో 50 డస్క్ బల్లాలు పంపిణీ




**కల్లూరు, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** స్ఫూర్తి సహకారంతో మండలంలో నాలుగు ప్రాథమిక పాఠశాలలో ఎన్ డబ్ల్యు ఏ ఆశ్రయ అమెరికా ఫౌండేషన్ వారి సౌజన్యంతో 3.40 లక్షల విలువ గల 50 డస్క్ బెంచీలను నాలుగు పాఠశాలలకు సోమవారం పంపిణీ చేశారు. ఇటీవల స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వాల్యూ దృష్టికి తీసుకోవడంతో 15 రోజులు వ్యవధిలోనే 50 డస్క్ బెంచీ లు పాఠశాలకు వితరణ అందజేయడం విశేషం చెన్నూరు కాంప్లెక్స్ పరిధిలోని చెన్నూరు ఎంపీపీ ఎస్ ( హెచ్ డబ్ల్యు ) 12, ఎంపీపీస్ చెన్నూరు 15, ఎంపీపీస్ వెంకటరాంపురం 14, ఎంపీపీస్ రావికంపాడు 5, కల్లూరు బాలికలున్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీపీస్ అడివిబోడిమల్లె పాఠశాల 4 . డస్క్ బెంచీలు అందజేశారు. జడ్.పి.హెచ్.ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వి ఝాన్సీ రాణి, అడిగిన15 రోజుల వ్యవధిలోనే బెంచీలు ఏర్పాటు చేసినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఫౌండేషన్ వారికి ప్రత్యేకంగా ఎన్ డబ్ల్యు ఏ ఆశ్రయా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం చెన్నూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నల్లజాల కిషోర్, చెన్నూరు కాంప్లెక్స్ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు మధు, చెన్నూరు హ్యాబిటేషన్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యర్నం అప్పారావు, మందడపు రమాదేవి , యర్నం నాగరాజు, ధరావత్ రాజు, స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు జీవితమే ముద్దు : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గణేశ్వర్






**మెదక్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గణేశ్వర్ పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు నశా ముక్త్ యువ భారత్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను తెలిపారు.దేశాన్ని మాదకద్రవ్యాల (డ్రగ్స్) రహితంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ ఉద్యమమే "నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్", ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2026 ఆగస్టు 2న ప్రారంభించారు. అభివృద్ధి చెందిన భారతదేశం (వికసిత్ భారత్) లక్ష్య సాధనలో యువతను భాగస్వాములను చేయడం, వారిని వ్యసనాలకు దూరంగా ఉంచడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. యువతలో మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టడం, వ్యసనాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం,యువకులలో ఆరోగ్యకరమైన జీవనశైలిలో మార్పులకైవారిలో సృజనాత్మకను డెవలప్ చేయడం, క్రీడలు, సంస్కృతి, ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించడం ఈ ప్రోగ్రాం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. కాబట్టి యువకులు ఆరోగ్యంగా వుండాలని, ఆరోగ్యవంతమైన విద్యార్థులు సమాజానికి, దేశానికి వరమని, యువకులలో నైతిక విలువలు పెరగాలని, క్రమశిక్షణ అభివృద్ధికి నిచ్చెన మెట్టని, చదువే విద్యార్థికి ముఖ్య ఉద్దేశ్యంగా వుండాలని, చెడు అలవాట్లకు, చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు దూరంగా వుండాలని, తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకొని, తినీతినక, పస్తులుండి, అప్పులు చేసి చదివిస్తున్నారని, విద్యార్థులు మంచి క్రమశిక్షణతో వుండి వున్నత చదువులు చదవాలని, డ్రగ్స్,మత్తు, మాదక ద్రవ్యాలకు అలవాటు పడవద్దని, మంచి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని, ఒక్కసారి డ్రగ్స్ కు అలవాటు పడితే పూర్తిగా దానికి బానిసలై పోతారని, శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, సామాజికంగా చాలా నష్టపోతారని, ప్రతి ఒక్కరు ఏదో ఒకటి సాధించడానికి పుట్టారని, విద్యార్థులు విలువైన జీవితాన్ని జీవించాలని, ఏది సాధించాలన్నా విద్యార్థుల యవ్వన దశే కీలకమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ తెలిపారు. చివరగా విద్యార్థులతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

# ఖమ్మం ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ లో అంతా నాయకులే

- ఉమ్మడి ఖమ్మం గులాబీ పార్టీలో గుబులు పుట్టిస్తున్న వర్గవిభేధాలు
- ఖమ్మం, వైరా నుంచి అశ్వారావుపేట, ఇల్లందు వరకు వర్గ విభేదాలపై చర్చే
- గులాబీ పార్టీ పిలుపు ఒకటే, నేతల దారులు వేరా?
- ఎవరి వెంట ఎవరు? ఎక్కడ ఎవరికి బలం?
- ఎన్నికల తర్వాత మారిన రాజకీయ సమీకరణాలపై తర్జన భర్జనలు
- వద్దిరాజు, పువ్వాడ, కందాళ వెంట భజనపరులదే హవా

**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) రాజకీయాలు మరోసారి చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఒకవైపు అధికార కాంగ్రెస్‌పై రాజకీయ పోరాటాలను విస్తరించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం కార్యక్రమాలు ప్రకటిస్తుండగా, మరోవైపు కొన్ని నియోజకవర్గాల్లో అంతర్గత సమన్వయం, నాయకుల మధ్య విభేదాలు, భజనపరుల మాటలతో ఆధిపత్య పోరుపై వరుస కథనాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ఖమ్మం, పాలేరు, కొత్తగూడెం, వైరా, అశ్వారావుపేట, ఇల్లందు నియోజకవర్గాల్లో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, నాయకుల మధ్య సమన్వయం, స్థానిక నాయకత్వంపై భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇవి రాజకీయ వర్గాలు, స్థానిక నాయకుల నుంచి వచ్చిన సమాచారంపై ఆధారపడిన కథనాలు మాత్రమేనని, బహిరంగంగా పార్టీ అంతర్గత నివేదికగా ధృవీకరించబడిన అంశాలుగా చూడరాదని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

**--- ఖమ్మం, పాలేరు, కొత్తగూడెం, వైరాలో మూడు వర్గాల చర్చ**

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, వద్దిరాజు రవిచంద్ర, తాతా మధుసూదన్, నామ నాగేశ్వరరావు, సండ్ర వెంకటవీరయ్య తో పాటు ఉద్యమకారులు తో కూడిన వర్గాలు తార స్థాయికి చేరాయి. ఏవరీ క్యాంప్ వారిదే అన్నట్లు రాజకీయాలు చేస్తూ గందరగోళం చేస్తున్నారు. ఆ పార్టీ లో ఒకరిపై ఒకరికి నమ్మకాలు లేవు అనేది స్పష్టం అని చెప్పక తప్పదు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పరాభవం తప్పదు అని తెలుస్తుంది. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అందరిని కలుపుకోవడంలో ఘోర వైఫ్యలం చెందారనే అపవాదు ఉంది మరి. ఇలా అయతే అజయ్ కుమార్ చేస్తున్న రాజకీయంగా కొందరికి నచ్చటం లేదు అని గట్టిగా చేప్పుతున్నారు. ఈ అంశాలపై ఆ పార్టీ అధిష్టానం సమన్వయం చేయకపోతే ఆ పార్టీకి మనుగడ కష్టంమే అని చెప్పకతప్పదు. మరోవైపు వైరా నియోజకవర్గంలో బానోత్ మనీషా లక్ష్మి వర్గం, మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ బానోత్ చంద్రావతి వర్గం, తాతా మధుసూదన్ అనుచరులు గిరిబాబు వర్గాలుగా విడిపోయి ఎవరి రాజకీయాలు వారే చేస్తుండటం ఆ పార్టీలో వర్గాలుగా చీలిక ఏర్పడి రోడ్డున పడుతున్నారు. ఇలా అయితే ఆ పార్టీ మనుగడ ప్రశార్ధకంగా మారుతుంది. వైరా నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి మూడు వర్గాలుగా కనిపిస్తోందంటూ ఇటీవల వెలువడిన రాజకీయ కథనం చర్చకు దారితీసింది. మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కుమార్తె మనీషా ఒక వర్గానికి, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి మరో వర్గానికి, గిరిబాబు నాయకత్వంలో మరో వర్గం ఏర్పడిందంటూ ఆ కథనం పేర్కొంది. పార్టీ అధిష్ఠానం ఇచ్చే పిలుపులకైనా అన్ని వర్గాలు ఒకే వేదికపైకి రావడం కష్టంగా మారుతోందని, కార్యక్రమాల సమయంలో కూడా నాయకులు, కార్యకర్తల మధ్య ఘర్షణాత్మక పరిస్థితులు ఏర్పడుతున్నాయని అందులో పేర్కొన్నారు. అయితే ఈ వివరాలకు సంబంధించి సంబంధిత నాయకులందరి నుంచి ఒకే విధమైన అధికారిక ప్రకటన వెలువడినట్లు ఆధారం లేదు. అందువల్ల ఇది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చగానే చూడాల్సి ఉంటుంది. ఇది ఇలా ఉండగా పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా మూడు వర్గాలుగా చీలిక ఏర్పడిన పరిస్థితి ఇప్పుడు హట్ ట్రాఫిక్ గా నడుస్తుంది. పాలేరు లో కందాళ, పువ్వాడ, సండ్ర కు చెందిన అనుచరులను కందాళ వర్గం కలుపుకొని పోవడం లేదు అనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఖమ్మం, వైరా, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో భజన పరుల మాటలతో పువ్వాడ, కందాళ, చంద్రావతి లు విని మరింత తప్పులు చేస్తున్నారు. ఈ తప్పులు కారణంగా పార్టీ ఉనికి కోల్పోయిన సందర్భం లేకపోలేదు. మరోవైపు ఎం పి వద్దిరాజు రవిచంద్ర పరిస్థితి ఆగమాగం అని చెప్పక తప్పదు. రవిచంద్ర కేవలం తనకు అనుకూలంగా ఉన్న భజనపరుల మాటలకే తగిన ప్రాధాన్యత ఇవ్వడం కారణంగా నష్టం జరుగుతుంది అనేది గమనించకపోవడం శోచనీయం. కేవలం రవిచంద్ర డబ్బులతో రాజకీయం చేయడం కూడా అతనికి తీవ్ర నష్టం చేస్తుంది. ఆయన కేవలం ప్రెస్ పేరుతో యూనియన్ నేతలు తన వెంటే ఉన్నారని, అందరూ తన వారే అని నమ్మి నష్టపోతున్నారు. దీనితో రవిచంద్ర కు అనుకూలంగా ఉన్నట్లు నటించడం షరా మాములే అని తెలుస్తుంది. అయన వారిని కాదు అని, కాని వారిని అవును అనడం రవిచంద్ర కు వెన్నతో పెట్టిన విద్య అని రాజకీయ మేధావులు చెవులు కొరక్కొవడం జరుగుతుంది. ఇలా అయితే రవిచంద్ర రాజకీయ భవిష్యత్తు శూన్యం అని చెప్పక తప్పదు.

**--- పార్టీ కార్యక్రమమే, కానీ బలప్రదర్శన ఎవరిది?**

ఒకే కార్యక్రమం, వేర్వేరు శిబిరాలతో ఆ పార్టీ లో నష్టం జరుగుతుంది మరి. వైరాలో అసలు ప్రశ్న ఇక్కడే మొదలవుతోంది. పార్టీ పేరుతో జరిగే కార్యక్రమాల్లో కార్యకర్తలు, నాయకులు ఒకే వేదికపై కనిపించాల్సిన పరిస్థితిలో, నాయకత్వానికి సంబంధించిన అంతర్గత విభేదాలు బయటపడుతున్నాయనే ప్రచారం ఎందుకు వస్తోంది? పార్టీ కార్యక్రమాలకు హాజరయ్యే నాయకుల సంఖ్య, ఎవరెవరితో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, ఎవరెవరు విడిగా సమావేశాలు పెడుతున్నారు అనే అంశాలే స్థానిక రాజకీయాల్లో చర్చకు కారణమవుతున్నాయి. ఇటీవల వచ్చిన కథనం ప్రకారం కార్యక్రమాల్లో తోపులాటల వరకు పరిస్థితులు వెళ్లిన సందర్భాలున్నాయని పేర్కొనడం మరింత చర్చకు దారితీసింది. ఈ ఆరోపణలను స్వతంత్రంగా నిర్ధారించాల్సి ఉంది.

**--- అశ్వారావుపేటలో అసలు చిచ్చు ఎక్కడ?**

తాటి వర్సెస్ మెచ్చా, ఆధిపత్య పోరుపై వరుస కథనాలుఅశ్వారావుపేటలో అంతర్గత విభేదాల చర్చ కొత్తది కాదు. మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు మధ్య రాజకీయ విభేదాలపై గతంలోనూ ఆరోపణలు ఉన్నాయి. 2026 జూలైలో వచ్చిన ఒక నివేదిక ప్రకారం మండల సమన్వయకర్త ఎంపిక తర్వాత పార్టీ శ్రేణుల్లో మళ్లీ విభేదాలు తలెత్తినట్లు పేర్కొంది. ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యం, పార్టీ కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు వంటి అంశాలపై అసంతృప్తి ఉందని ఆ కథనం తెలిపింది. అయితే పార్టీ నాయకత్వం నుంచి ఈ అంశాలపై అధికారికంగా పూర్తి స్థాయి వివరణ వెలువడలేదని అదే నివేదిక పేర్కొంది.

**--- ఒకే నియోజకవర్గం, రెండు రాజకీయ కేంద్రాలా?**

పార్టీ కార్యక్రమాల నిర్వహణలోనే విభేదాలు బయటపడుతున్నాయా?అశ్వారావుపేటలో పరిస్థితిని గమనిస్తే మరో ఆసక్తికరమైన అంశం కనిపిస్తోంది. ఒకవైపు మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు జరుగుతుండగా, మరోవైపు తాటి వెంకటేశ్వర్లు కూడా నియోజకవర్గంలో రాజకీయంగా చురుకుగా ఉన్నట్లు వివిధ వార్తా కథనాలు చెబుతున్నాయి. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఇరువైపులా జరిగిన సమావేశాలు, నిరసనలు, కార్యకర్తల కార్యక్రమాలు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చకు కారణమయ్యాయి. ఒకే పార్టీకి చెందిన నాయకులు వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించడం పార్టీ అంతర్గత సమన్వయంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నదని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.--- చంద్రుగొండలో బయటపడిన రెండు బృందాల వ్యవహారం ఒకే అంశం, రెండు బృందాలు., రెండు వినతిపత్రాలుఅశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని చంద్రుగొండలో ఇటీవల ఒకే అంశంపై భారత రాష్ట్ర సమితికి చెందిన నాయకులు రెండు వేర్వేరు బృందాలుగా వెళ్లి అధికారులకు వినతిపత్రాలు సమర్పించినట్లు ఒక స్థానిక కథనం పేర్కొంది. ఒక బృందానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నాయకత్వం వహించగా, మరో బృందంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు సహా పలువురు నాయకులు ఉన్నట్లు నివేదిక




తెలిపింది. ఒకే పార్టీకి చెందిన నాయకులు ఒకే సమస్యపై వేర్వేరుగా కార్యక్రమాలు చేపట్టడం స్థానిక స్థాయిలో సమన్వయంపై చర్చకు దారితీసింది.

**--- అశ్వారావుపేటలో ప్రశ్న ఒక్కటే**

నియోజకవర్గానికి తుది నాయకత్వం ఎవరి చేతిలో ఉందో తెలియని పరిస్థితి. అశ్వారావుపేటలో జరుగుతున్న పరిణామాల వెనుక ప్రధాన రాజకీయ ప్రశ్న నాయకత్వ సమన్వయమే. ఎవరు నియోజకవర్గ బాధ్యతలు చూస్తారు? పార్టీ కార్యక్రమాలను ఎవరు సమన్వయం చేస్తారు? స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ద్వితీయ శ్రేణి నాయకులు ఒకే నిర్ణయంతో ముందుకు వస్తారా? అనే ప్రశ్నలు కార్యకర్తల్లో చర్చకు వస్తున్నాయి. ఇదే సమయంలో 2026లో కొన్ని వార్తా కథనాలు మెచ్చా నాగేశ్వరరావును నియోజకవర్గ బాధ్యతల్లో ఉన్న నాయకుడిగా పేర్కొన్నాయి. మరోవైపు తాటి వెంకటేశ్వర్లు కూడా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. దీంతో స్థానిక నాయకత్వంపై స్పష్టత ఎంతవరకు ఉందన్నదే ఇప్పుడు కీలక అంశంగా మారింది.

**--- ఇల్లందు లోనూ పాత విభేదాలకు కొత్త రూపమా?**

హరిప్రియ నాయక్ చుట్టూ గతంలోనూ అసమ్మతి, ఇప్పుడు పరిస్థితి ఏమిటి?ఇల్లందు భారత రాష్ట్ర సమితిలోనూ గతంలో అంతర్గత విభేదాలపై పలు వార్తా కథనాలు వెలువడ్డాయి. మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ నాయకత్వంపై అసమ్మతి వర్గం అభ్యంతరాలు వ్యక్తం చేసిన సందర్భాలు గతంలో నమోదయ్యాయి. 2025లో పట్టణ పార్టీ అధ్యక్ష పదవి నియామకంపై జిల్లా నాయకత్వం, నియోజకవర్గ బాధ్యతలు చూస్తున్న హరిప్రియ నాయక్ వేర్వేరు పేర్లు ప్రకటించడంతో వివాదం తలెత్తినట్లు వార్తా కథనం పేర్కొంది. అంటే ఇల్లందు లో నాయకత్వ సమన్వయంపై చర్చకు గతంలోనే నేపథ్యం ఉన్నట్లు ఈ పరిణామాలు సూచిస్తున్నాయి.

**--- అయితే ఇల్లందులో ప్రస్తుత చిత్రం ఏంటి?**

విమర్శలు ఒకవైపు, పార్టీ కార్యక్రమాలు మరోవైపు2026లో హరిప్రియ నాయక్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు వార్తలు కూడా వెలువడ్డాయి. ఆగస్టు చివర్లో ఇల్లెందు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి బీఆర్ఎస్ నిర్వహించే కార్యక్రమాల్లో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చినట్లు నివేదిక వెలువడింది. జూన్‌లోనూ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించినట్లు మరో నివేదిక పేర్కొంది. దీంతో ఇల్లెందులో పార్టీ కార్యక్రమాలు పూర్తిగా నిలిచిపోయిన పరిస్థితి ఉందని చెప్పడం సరైనది కాదు; అయితే నాయకత్వం, సమన్వయంపై గతంలో ఉన్న విభేదాల ప్రభావం ఎంతవరకు కొనసాగుతోందన్నది పరిశీలించాల్సిన అంశం.

**--- ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌కు మారిన రాజకీయ సమీకరణాలు**

అధికార పార్టీ నుంచి ప్రతిపక్షానికి, అక్కడి నుంచి అంతర్గత పునర్వ్యవస్థీకరణకుఅసెంబ్లీ ఎన్నికల తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ రాజకీయ పరిస్థితి గణనీయంగా మారింది. గతంలో అధికారంలో ఉన్న సమయంలో వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక బలమైన నాయకత్వాలు ఒకే రాజకీయ వేదికపై ఉన్నప్పటికీ, ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత ఎవరి రాజకీయ ప్రాధాన్యం ఎంత అనే ప్రశ్నలు ముందుకు వచ్చాయి. 2022 నాటి నివేదికల్లోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిట్టింగ్‌లు, మాజీ ఎమ్మెల్యేల మధ్య అంతర్గత పోటీ ఉన్నట్లు పేర్కొన్నారు. 2026 నాటికి కూడా అశ్వారావుపేట, ఇల్లందు వంటి ప్రాంతాల్లో నాయకత్వ సమన్వయంపై కథనాలు కొనసాగుతుండటం ఈ అంశానికి కొనసాగింపుగా రాజకీయ పరిశీలనకు దారితీస్తోంది.---

**గులాబీ శ్రేణులకు అసలు పరీక్ష ఇక్కడే**

నాయకుల మధ్య విభేదాలు, కార్యకర్తల మధ్య అయోమయమైతే?ఒక రాజకీయ పార్టీలో నాయకుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండటం సాధారణమే. కానీ అవే విభేదాలు పార్టీ కార్యక్రమాల నిర్వహణలో, నాయకత్వ నిర్ణయాల్లో, కార్యకర్తల సమన్వయంలో బయటపడితే దాని ప్రభావం సంస్థాగతంగా కనిపించే అవకాశం ఉంటుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం వినిపిస్తున్న చర్చ కూడా ఇదే. ఎవరి కార్యక్రమానికి వెళ్లాలి? ఎవరి ఆదేశాన్ని అనుసరించాలి? నియోజకవర్గంలో పార్టీ తరఫున తుది నిర్ణయం ఎవరిది? అనే ప్రశ్నలు కేడర్‌లో తలెత్తుతున్నాయన్నది ఇటీవల వచ్చిన కథనాల ప్రధాన అంశం. అయితే ఈ ప్రశ్నలకు పార్టీ రాష్ట్ర నాయకత్వం లేదా సంబంధిత నియోజకవర్గాల అధికారిక నాయకత్వం నుంచి స్పష్టమైన సమాధానం రావాల్సి ఉంది.

**--- అయిదు నియోజకవర్గాలు, ఒకే సమస్య?**

ఖమ్మం లో నాలుగు వర్గాల చర్చ, పాలేరు లో మూడు వర్గాల చర్చ, వైరాలో మూడు వర్గాల చర్చ, అశ్వారావుపేటలో నాయకత్వ పోటీ, ఇల్లందు లో పాత అసమ్మతి నెలకొంది. వైరాలో మనీషా, చంద్రావతి, గిరిబాబు వర్గాలుగా రాజకీయ కథనాలు పేర్కొంటుండగా అశ్వారావుపేటలో తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు అనుచర వర్గాల మధ్య ఆధిపత్య పోరుపై వరుస కథనాలు వెలువడ్డాయి. ఇల్లందులో హరిప్రియ నాయక్ నాయకత్వంపై గతంలో వచ్చిన అసమ్మతి, పార్టీ పదవుల నియామకంపై తలెత్తిన విభేదాలు రాజకీయ చరిత్రలో నమోదయ్యాయి. ఈ అయిదు ప్రాంతాలను కలిపి చూస్తే ఒక ప్రశ్న మాత్రం ముందుకు వస్తోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు ఇప్పుడు ప్రధాన సవాలు ప్రత్యర్థి పార్టీనా? లేక ముందుగా అంతరరత సమన్వయాన్ని పునర్నిర్మించుకోవడమా? ఈ ప్రశ్నకు సమాధానం పార్టీ తీసుకునే తదుపరి నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది.

**--- అధిష్ఠానం ఏం చేస్తుంది?**

వర్గాలను కలుపుతుందా? లేక కొత్త నాయకత్వ సమీకరణాలకు తెరతీస్తుందా? ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలంటే స్థానిక నాయకత్వాల మధ్య సమన్వయం కీలకంగా మారింది. ముఖ్యంగా నియోజకవర్గాల వారీగా స్పష్టమైన బాధ్యతలు, పార్టీ కార్యక్రమాలపై ఏకాభిప్రాయం, స్థానిక నాయకుల మధ్య సమన్వయ సమావేశాలు, కార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం వంటి అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇటీవల వెలువడిన కథనాల్లో కనిపిస్తున్న విభేదాలు పార్టీ అధికారికంగా ధృవీకరించిన అంతర్గత సంక్షోభంగా భావించడానికి ఇంకా మరింత ప్రత్యక్ష ఆధారం అవసరం. కానీ ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. నాయకుల మధ్య వచ్చే ప్రతి విభేదం ఇప్పుడు బహిరంగ రాజకీయ చర్చగా మారుతోంది. ఇలా వర్గవిభేధాలు ఉంటే ఆ పార్టీ మనుగడ పెద్ద ప్రమాదంలో పడే పరిసితి కనిపిస్తుంది. ఇప్పటికైనా ఆ పార్టీ అధిష్టానం నాయకత్వాన్ని సమన్వయం చేయకపోతే ఆ పార్టీకి మనుగడ దెబ్బ తిని ఉనికిని కోల్పోయే ప్రమాదం లేకపోలేదు మరి.

# అలరించిన ప్రజా కళారూపాలు, ప్రదర్శనలు

**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** అఖిల భారత కిసాన్ మజ్దూర్ సభల సందర్భం గా యస్ఆర్ అండ్ బిజీయన్ఆర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన బహిరంగ సభలో ఉభయ తెలుగు రాష్ట్రలు, తమిళ నాడు, ఒరిస్సా నుండి వచ్చిన ప్రజా కళాకారులు బహిరంగ సభకు ముందు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈప్రదర్శనలను అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నిర్వాహణలో జరిగాయి.రైతు కూలీల ఊరేగింపు బహిరంగ సభ ప్రాంగణం లో ప్రవేశించగానే వేదిక పైన తాము కళా కౌశలాన్ని ప్రదర్శించారు. తొలుత జంగారెడ్డి గూడెం ఏజెన్సీ ప్రాంతం నుండి వచ్చిన కొమ్ము కళాకారులు డప్పులు వాంచుతూ లయ బద్దంగా నృత్యం చేశారు.ఓగ్గు కాదు మల్లక్క అదిలాబాద్ టీం ప్రదర్శించింది,"అన్నదాత రైతన్నా అన్ననృత్యం రైతుపడే బాధలను, దోపిడీ ని వివరించే విధంగా మహిళా బృందం అద్భుతం గా ప్రదర్శన ఇచ్చారు. భద్రాచలం ప్రాంతం నుండి వచ్చిన గిరిజన కళాకారులు బాణాలు ధరించి చేసిన ఆదివాసీ ప్రదర్శన విశేషం గా ఆకట్టుకుంది. గంగిరెద్దు వేషధారణతో ఒకళాబృంధం ప్రదర్శించిన ప్రదర్శన ఆకట్టుకుంది, ఖమ్మం ప్రాంతంకు చెందిన కోలాటం దళం ప్రదర్శన,మహబూబాబాద్ కు చెందిన మహిళా డప్పుదళం పిరమిడ్ ప్రదర్శన ఆకట్టుకుంది.టేకులపల్లికి చెందిన మహిళలు బంజారా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం శ్రీకాకుళం గిరిజన పోరాటం దృశ్యరూపంగా సిక్కోలు యుద్ధం జముకుల కథ ను ఆంధ్రప్రదేశ్ ఉత్తరాంధ్ర కళాకారులు ప్రదర్శించారు. హైదరాబాద్ కళాకారులు అమరుడు నాగన్న స్మృతిలో ఆధునిక మౌన నృత్యరూపకం కవితాత్మకంగా ప్రదర్శించారు."మనిషి మరణించ వచ్చు కానీ పాటకు మరణం లేదు"అంటూ నాగన్న అమరత్వం పైన అద్భుతమైన దృశ్యరూపం ప్రదర్శించారు. సభలో తమిళ నాడు కోలాం జిల్లా నుండి వచ్చిన కళాకారులు తమిళ భాషలో పాడిన ఎర్రజెండా పాటలు ఆకట్టుకున్నాయి. ఓరిస్సాతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజా కళాకారులు వేదిక పై పాటలు పాడారు.తొలిసారి ఖమ్మం లో వివిధ జిల్లాల, రాష్ట్రంల కళాకారుల కళాబృందాలు కనువిందు చేయడమే కాక ఖమ్మం ప్రజలను ఆకట్టుకున్నాయి.అరుణోదయ తెలంగాణా కళాకారులు ప్రదర్శనలకు నాయకత్వం వహించారు. పి.వేణు,ఉదయగిరి, శ్రీశైలం, వద్దెన్న, బి.,లక్ష్మన్న,జ్యోతి, మంగ, ఉమేష్, దదితరులుఈ ప్రదర్శనలకు నాయకత్వం వహించారు. బహిరంగసభకు వచ్చిన వేలాది మంది ప్రజలు ప్రజా కళారూపాలను ఆస్వాదించారు.





# పాలెపు ఆధ్వర్యంలో 44 వ డివిజన్ లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, డైనమిక్ కాంగ్రెస్ యూత్ లీడర్ తుమ్మల యుగంధర్ సహకారంతో సోమవారం 44 వ డివిజన్ మాజీ తాజా కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ చొరవతో రూ 32000 వేల రూపాయల విలువైన చెక్కును లబ్ధిదారుడికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు మాట్లాడుతూ 44 వ డివిజన్ ప్రజలకు సంక్షేమ ధ్యేయంగా డివిజన్ మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, పాలెపు వెంకటరమణ ఆధ్వర్యంలో నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు భరోసా కల్పించేలా ఆయన నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్నారని డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విప్రో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కు ఎంపికైన 42 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** ప్రముఖ అంతర్జాతీయ సంస్థ విప్రో అనుబంధ విప్రో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ కు తమ కళాశాలకు చెందిన 42 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ రంగం వైపే కాకుండా కోర్ బ్రాంచ్‌లకు సంబంధించిన ఉద్యోగాల వైపు కూడా ఉద్యోగ అవకాశాలను అన్వేషించడం ద్వారా సమాజంలో సమతుల్యత పాటించవచ్చని సూచించారు. ప్రోడక్షన్, మ్యానుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి రంగాలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. చెన్నయ్ , బెంగుళూరు లో గల విప్రో సంస్థ ప్లాంట్‌లకు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో ఈ.సి.ఈ., ఈ.ఈ.ఈ, విభాగాలకు చెందిన 42 మంది విద్యార్థులు ఎంపికవ్వడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి హర్షం వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైని ఉద్యోగానికి గాను ఎంపికైన విద్యార్థులకు 2.5 లక్షల వార్షిక ఆదాయం, పి.యఫ్, ఇన్సూరెన్స్ లతో పాటు ఇతర అలవెన్సులు అందుతాయని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. కోర్ బ్రాంచ్‌లు మనుగడ కష్టకాలమైన ఈ రోజులలో కూడా తమ విద్యార్థులకు విప్రో వంటి అంతర్జాతీయ సంస్థలో ఉద్యోగాలు దక్కించడంలో విజయం సాధించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ తెలిపారు. ఎంబడెడ్ సిస్టమ్స్, వి.ఎల్.యస్.ఐ, డిజిటల్ సిగ్నల్ ప్రాసెసింగ్ వంటి అంశాలపై తమ కళాశాలలో అందించిన నిరంతర శిక్షణా తరగతులు ఈ విజయానికి తోడ్పడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డాక్టర్ యన్. సవిత, డాక్టర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మన గోదావరి-మన బాధ్యత

- స్వచ్ఛతలో పాల్గొన్న డబ్ల్యూజేఐ పాత్రికేయులు




**కరీంనగర్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** జీవనది గోదావరిని కాపాడుకోవడం, భవిష్యత్తు తరాలకు సుస్థిర పర్యావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఎన్టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ పుష్కరఘాట్ గోదావరినది వద్ద చేపట్టిన క్లీన్లీనెస్ డ్రైవ్ గోదావరి రివర్ బ్యాంకు కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూజేఐ) సభ్యులు, అంతర్గాం, రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. నది తీరంలో చేపట్టిన స్వచ్ఛత పనుల్లో పాల్గొని చెత్త చెదారాన్ని తొలగించారు. తొలగించిన చెత్తను ట్రాక్టర్లలో వేసి దూరంగా పడవేయించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ ఈ.డి. (ఆర్అండ్ టి) చందన్ కుమార్ సమంత ప్రెస్ క్లబ్ పాత్రికేయులను ప్రత్యేకంగా అభినందించారు. ఎన్టీపీసీ అధికారులు, ఉద్యోగులు, గోలివాడ, విలేజి అంతర్గాం గ్రామ ప్రజలతో కలిసి పాత్రికేయులు క్లీన్లీనెస్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం, రామగుండం ప్రెస్ క్లబ్ ల అధ్యక్షుడు పంజాల రాధాస్వామిగౌడ్, సభ్యులు కాంపెల్లి మల్లిఖార్జునస్వామి, దాసరి విష్ణుకుమార్, పల్లికొండ మధూకర్, తగురం కరుణాకర్, పూసాల రవి, తూండ్ల శ్రీనివాస్ పటేల్, నగునూరి రాజయ్య గౌడ్ లు పాల్గొన్నారు.

# కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్వహణ అస్తవ్యస్తం

- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు, రోగులు

**కల్లూరు, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రజల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ఏర్పాటు కల్లూరులో కోట్లాది రూపాయలతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మించి ప్రజలకు అందుబాటులో తెచ్చారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారి ఎవరిష్టం వారిదిగా వ్యవహరిస్తూ పేదలకు వైద్య సేవలు అందించడంలో పూర్తిగా విఫలం అవుతుంది. సుమారు రూ 10.50 కోట్ల రూపాయలతో అధునాతనమైన బిల్డింగులు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది. వైద్యుల్ని పూర్తిస్థాయిలో నియమించటం కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉన్నత స్థాయి అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కల్లూరులో సిహెచ్ సి ఏర్పాటు చేసిన దగ్గర నుండి నిర్వహణకు పూర్తిస్థాయిలో విధులు నిర్వహించేందుకు సూపర్డెంట్ ను నియమించకపోవడం ప్రజలకు శాపంగా మారింది. డిప్యూటేషన్ పై సూపర్డెంట్ నియమించటం తో నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వైద్యులు విధులకు అప్పుడప్పుడు వస్తు ఒకటి రెండు గంటలు పని చేస్తూ వెళుతూ ఉంటే కింది సిబ్బంది అదే అలుసుగా తీసుకొని వారు అదే రీతిలో నడుస్తుండటంతో ప్రజలకు వైద్యం ఎలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం సూపర్డెంట్ గా పనిచేస్తున్న వైద్యాధికారి ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణాజిల్లా తిరువూరులో ప్రైవేట్ హాస్పటల్ నిర్వహిస్తూ అక్కడే ఎక్కువ సమయం కేటాయిస్తూ ఎప్పుడో ఒకసారి కల్లూరు లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కువచ్చి అలా విజిట్ చేసి వెళ్ళిపోతుంటారు. ఆస్పత్రికి ఎవరు వెళ్ళిన సూపర్డెంట్ ఎక్కడ అంటే ఇప్పుడే బయటికి వెళ్లారు వస్తారు అనే సమాధానం చెబుతారు. అసలు ఆయన ఎప్పుడు వస్తారు ఎవరికి తెలియదు . రోగులు వచ్చి ఓపి రాయించుకొని వైద్యుల కోసం ఎదురు చూపే ప్రతిరోజు జరిగే నిత్య సత్యం .పర్మినెంట్గా సూపర్నెంట్ ను నియమిస్తే అతనికి పూర్తిస్థాయి బాధ్యత ఉంటుంది. డిప్యూటేషన్ పై వచ్చిన వారు సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో ఇదేమిటని ప్రశ్నిస్తే ఇది నా డ్యూటీ కాదు ఏదో డిప్యూటేషన్ మీద వచ్చాను, వద్దంటే వెళ్ళిపోతాను అంటూ ప్రశ్నించిన వారిని బెదిరించటం పరిపాటిగా మారింది. --- ఆసుపత్రిలో పూర్తిస్థాయి డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలి సిహెచ్ సి హాస్పిటల్ లో వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 14 మంది డాక్టర్లు ఉండాలి. ప్రస్తుతం ఐదుగురు డాక్టర్లు పనిచేస్తున్నారు. ఇద్దరు పర్మనెంట్ డాక్టర్లు. మత్తు డాక్టర్ అశోక్, జనరల్ మెడిసిన్ రంజిత్ లు, డిప్యూటేషన్ పై డాక్టర్లు ముగ్గురు ఒకరు సూపర్డెంట్, బానోత్ రమేష్, ఈ ఎన్ టి డాక్టర్ రవికుమార్ , ఎంఎస్ జనరల్ సర్జన్ డాక్టర్, మహిళా డాక్టర్ నికిత . ఉన్నారు. భర్తీ చేయాల్సిన డాక్టర్ పోస్టు పిల్లల వైద్యులు, స్త్రీల వైద్యులు, డెంటల్, ఆర్థోపెడిక్, నేత్ర వైద్య నిపుణులు, న్యూరాలజిస్ట్, చేస్ట్ ఫిజీషియన్, జనరల్, మెడిసిన్, యూరాలజిస్ట్, తదితర పోస్టులకు వైద్యులను నియమించాల్సి ఉంది. అదేవిధంగా ఎక్సరే, ఈసీజీ, ల్యాబ్ నిర్వహణకు సంబంధించి సిబ్బందిని నియమించాలి. ప్రస్తుతం ప్రభుత్వ పరంగా 14 మంది నర్సులు, ఇద్దరు ఏఎన్ఎంలు, ఒక ఎఫ్ ఎన్ ఓ విధులు నిర్వహిస్తున్నారు. అవుట్సోర్సింగ్ లో 17 మంది సిబ్బంది ఉన్నారు. ఇంకా 15 మందికి పైగా సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం పేషంట్ కేర్లుగా ఐదుగురు, సెక్యూరిటీ విభాగంలో నలుగురు, శానిటేషన్ స్వీపర్లుగా ఏడుగురు, సూపర్వైజర్ గా ఒకరు పని చేస్తున్నారు. ఆస్పత్రి నిర్వహణ సక్రమంగా నిర్వహించకపోవటం, సిబ్బంది పట్ల సమన్వయం లేకపోవడంతో పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత ఆసుపత్రిలో అస్తవ్యస్తంగా తయారయింది. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి ఉంది. బాత్రూమ్స్ వాటర్ సప్లై సక్రమంగా లేదు.. పైపుల లీకేజీలు, ఉన్నాయి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం బ్లీచింగ్ చల్లకపోవడం వాటర్ ట్యాంకులు క్లీనింగ్ లేకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. కొంతమంది శానిటేషన్ సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని చర్చించుకుంటున్నారు. అర్హత లేని ఒక శానిటేషన్ మహిళను సెక్యూరిటీ గార్డుగా నియమించారని. ఆమె డ్యూటీ సక్రమంగా చేయట్లేదంటూ ఆరోపణలు ఉన్నాయి.. అవుట్సోర్సింగ్ కాంట్రాక్టర్ తో సూపర్వైజర్ గా పనిచేస్తున్న వ్యక్తి మిగతా సిబ్బందికి సంబంధించి లేనిపోని ఫిర్యాదులు చేస్తూ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పర్మినెంట్ సూపర్డెంట్ నియమించాలి పేద ప్రజలకుసక్రమంగా వైద్యం అందాలంటే ఆసుపత్రిలో పర్మినెంట్ సూపర్డెంట్ నియమించడంతో పాటు పర్యవేక్షణ కూడా సక్రమంగా చేస్తేనే పేద ప్రజలకు సరైన వైద్యం అందుతుందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాప్రతినిధులు ఆసుపత్రి నిర్వహణపై పర్యవేక్షణ పెంచితేనే ఆసుపత్రిలో పరిశుభ్రతతో పాటు పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని అందుకు జిల్లా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.



# గండ్లు పూడ్చి, రోడ్డు సౌకర్యం కల్పించాలి

- బుద్దారం-రాయగూడెం మధ్య నిలిచిన రాకపోకలు



**ఖమ్మం, నేలకొండపల్లి, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని వరదకు రోడ్డు కు గండి పడింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. దెబ్బతిన్న రహదారులను కాంగ్రెస్ నాయకులు ఇరగదిండ్ల నాగరాజు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...బుద్దారం–రాయగూడెం గ్రామాల మధ్య రహదారి వరదకు కొట్టుకపోయిందన్నారు. దీని వలన కట్టుకాచారం, రాయగూడెం, కొంగర, అప్పలనరసింహాపురం గ్రామాలకు చెందిన ప్రజలు రాకపోకలు నిలిచిపోయాన్నారు. బుద్దారం, రాజారాంపేట గ్రామాలకు చెందిన వారు జగ్గయ్యపేట రవాణా కు ఆటంకం కలుగుతుందన్నారు. అదే విధంగా వంతెన నిర్మాణం పూర్తైయినప్పటికీ అసౌకర్యంగా ఉండటం వలన వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. బుద్దారం వాగు గండి పడ్డ ప్రదేశం కు మరమ్మతులు చేపట్టి రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.



# ప్రభుత్వ భూమిని కబ్జా కోరల నుండి కాపాడండి..

- పానుగంటి పర్వతాలు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు..





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :**
శేరిలింగంపల్లి మండల పరిధిలోని కానమెట్టు సర్వేనెంబర్ 41/13 లో గల ప్రభుత్వ భూమి రెండు ఎకరాలకు పైగా ఐరన్ షీట్లు నాటి కబ్జా చేస్తున్న వారి నుండి భూమిని కాపాడాలని శేర్లింగంపల్లి మండల తహసీల్దార్ కి సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ.కె చందు యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి వినతి పత్రం ఇచ్చారు. ఈ భూమి సుమారుగా 300 కోట్ల విలువగల భూమి వెంటనే ప్రభుత్వం బ్లూ షీట్లను తొలగించి భూమిని స్వాధీనం చేసుకొని భూ కబ్జాదారులను అరెస్టు చేయాలని కోరుతూ ఈ భూమిని ప్రభుత్వ అవసరాలకు లేదా పేద ప్రజల డబల్ బెడ్ రూమ్ ల కొరకు ఉపయోగపడే విధంగా చర్యలు తక్షణమే చేయాలని ప్రభుత్వానికి అధికారులకు వినతి పత్రంతో డిమాండ్ చేశారు ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించకపోతే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున కమ్యూనిస్టు కార్యకర్తలతో. ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు వినతి పత్రం అందుకున్న తహసిల్దార్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టి.రామకృష్ణ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే చందు యాదవ్ సీపీఐ శేర్లింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి కే సుధాకర్, రామస్వామి, ఎస్ కొండలయ్య, ఎస్.వాసు తదితరులు పాల్గొన్నారు..

# ట్యాంక్ బండ్ పై ఏఐసీసీ – పీసీసీ పిలుపు మేరకు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష ధోరణికి భారీ నిరసన..

- పాల్గొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :**
కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష ధోరణికి నిరసనగా, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలు, సర్ ప్రక్రియపై పారదర్శకత మరియు జవాబుదారీతనం కోరుతూ ఏఐసీసీ పిలుపు మేరకు హైదరాబాద్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ వి. జగదీశ్వర్ గౌడ్ తో కలిసి మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ పృథ్వీ చౌదరి , తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి , నాంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్ ఖాన్ , మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కలిసి మాట్లాడారు.నిరసన కార్యక్రమంలో కావూరి ప్రసాద్, మన్నేపల్లి సాంబశివరావు, తెలంగాణ రాష్ట్ర ఎన్‌ఎస్‌యూఐ కార్యదర్శి చంద్రమౌళి, కామినేని వాసు, శశి, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు భాగ్యలక్ష్మి , రమాదేవి, సంతమ్మ, మనమ్మ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం మరియు నిష్పాక్షికతకు ప్రాధాన్యత కల్పించాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో పూర్తి విశ్వాసం ఉండేలా సంబంధిత అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకమైనదని, ప్రజల ఓటు హక్కు మరియు ఎన్నికల వ్యవస్థపై విశ్వాసాన్ని కాపాడేందుకు పారదర్శకమైన విధానాలు, సమగ్ర సమాధానాలు అవసరమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# 22 - ఏ ఎత్తివేస్తే ప్రభుత్వ భూములు మాయం

- నిషేధిత జాబితా తొలగింపుతో భూకబ్జాదారులకు రెక్కలు
- భవిష్యత్ తరాలకు ప్రభుత్వ ఆస్తులు అసలు దక్కవు
- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గితే ప్రభుత్వ భూములకు రక్షణ కరువే
- 22-ఏ ఉండగానే భూములను మింగేస్తున్నారు.. తొలగిస్తే ఒక్క అంగుళం కూడా మిగలనివ్వరు
- టీజేఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటీ రామకృష్ణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :**
ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణ కల్పించేందుకు అమలులో ఉన్న నిషేధిత జాబితా 22-ఏ ను ఎత్తివేయడం వల్ల ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం (టీజేఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటీ రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములకు రక్షణగా ఉన్న వ్యవస్థను బలహీనపరిస్తే భూకబ్జాదారులకు మరింత అవకాశం కల్పించినట్లవుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ భూములపై కన్నేసిన కొందరు వ్యక్తులు మొదట ఆక్రమణలకు పాల్పడి, అనంతరం వాటిని 100 గజాలలోపు ప్లాట్లుగా విభజించి రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో విక్రయిస్తున్నారనే ఆరోపణలు అనేక ప్రాంతాల్లో వినిపిస్తున్నాయని గౌటీ రామకృష్ణ తెలిపారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన రికార్డులు, సర్వే నంబర్లు, హక్కులు, వర్గీకరణ వంటి అంశాలను పూర్తిగా పరిశీలించకుండానే నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తే భవిష్యత్‌లో వివాదాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

**22-ఏ ఉండగానే కబ్జాలు**
22-ఏ జాబితా అమల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వ భూములపై ఆక్రమణలు, ప్లాట్లుగా విభజించడం, యదేచ్ఛగా రియల్ ఎస్టేట్ లావాదేవీలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎంతో ముఖ్యమైన 22-ఏ రక్షణను తొలగిస్తే ప్రభుత్వ భూములను గుర్తించడం, తిరిగి స్వాధీనం చేసుకోవడం ఎవరి తరం కాకుండా




పోతుందన్నారు.22-ఏ ఉండగానే ప్రభుత్వ భూములను మింగేస్తున్న కబ్జాదారులు అదే రక్షణను తొలగిస్తే ఒక్క అంగుళం భూమిని కూడా మిగలనివ్వరు అని గౌటీ రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

**కబ్జాలకు కళ్లెం ఎవరు.?**
ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి అని, వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. భూముల రికార్డుల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దేందుకు ప్రత్యేక పరిశీలన చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. అలాగే 22-ఏ నుంచి భూములను తొలగించే ముందు రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాల రికార్డులను సమగ్రంగా సరిపోల్చాలని తెలిపారు.అదే విధంగా ప్రభుత్వ భూములపై ఇప్పటికే జరిగిన ఆక్రమణలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, అనుమానాస్పద లావాదేవీలపై కమిటీ ఏర్పాటు చేసి ప్రత్యేక విచారణ చేపట్టాలని కోరారు. ప్రభుత్వ భూములను ప్లాట్లుగా మార్చి విక్రయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యవహారాలను కూడా అధికారులు బహిర్గతం చేసి వాటిపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటో తెలపాలని ఆయన కోరారు.

**రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు**
రాజకీయ నేతల ఒత్తిళ్లకు ప్రభుత్వం తలొగ్గి 22-ఏను ఎత్తివేస్తే అది కేవలం ప్రభుత్వ భూముల సమస్యను అసలు తీర్చదని దానివల్ల ప్రభుత్వ భూమి ఎక్కడ మిగలదని భవిష్యత్ తరాలకు చెందాల్సిన ప్రజా ఆస్తి క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంటుందని గౌటీ రామకృష్ణ పేర్కొన్నారు.ప్రభుత్వ భూముల విషయంలో ఎలాంటి మినహాయింపులు, సడలింపులు ఇచ్చినా పూర్తి పారదర్శకత పాటించాలని, భూముల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. 22-ఏ తొలగింపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే ముందు ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

**ప్రజా ఆస్తుల పరిరక్షణే బాధ్యత**
ప్రభుత్వ భూమి ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని, అది ప్రజల ఆస్తి అని గౌటీ రామకృష్ణ స్పష్టం చేశారు. రేపటి తరాలకు చెందాల్సిన భూములను ఈరోజే కబ్జాలు, అక్రమ లావాదేవీలకు గురిచేసే పరిస్థితులు రాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ భూములను గుర్తించి వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. 22-ఏ రక్షణను తొలగించే ఏ నిర్ణయమైనా ప్రజా ప్రయోజనాలు, ప్రభుత్వ ఆస్తుల భద్రత, భవిష్యత్ తరాల హక్కులను దృష్టిలో పెట్టుకుని మాత్రమే ఉండాలని గౌటి రామకృష్ణ స్పష్టం చేశారు.

# డా.వేము వందనం కు రెండు పురస్కారాలు






**రాజేంద్ర నగర్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** సంగీతం, సాహిత్య, సాంస్కృతిక సేవా సమన్వయసంస్థ హిమాయత్ నగర్ లోని శారదా కల్చర్ స్టుడియో లో నిర్వహించిన డా అక్కినేని నాగేశ్వరరావు, కళాప్రపూర్ణ గుర్రం జాషువా, గాన గంధర్వ డా ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం గార్ల జయంతి వేడుకల సందర్భంగా రచయిత, నటుడు, దర్శకులు డా వేము వందనం గుర్రం జాషువా గారి పై తన కవితను గానం చేసి పురస్కారం తో పాటు ఘన సన్మానం పొందారు. అలాగే రవీంద్ర భారతి లో కనుల పండుగగా అఖిల భారతీయ పద్మశాలి సంఘం నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకల్లో పాల్గొని రక్షణ దళానికి అక్షర నీరాజనం కవితా సంకలనం లో ముద్రించిన ★ అక్షరాలు రామబాణం తన కవితను గానం చేసి షీల్డ్ తో పాటుఘన సన్మానం పొందారు. ఓకే రోజు రెండు కార్యక్రమాల్లో పాల్గొని సన్మానం పొందడం తన నాలుగున్నర దశాబ్దాల సాహితీ,సాంస్కృతిక అనుభవంలో మొదటి సారి అని ఆనందాన్ని వ్యక్తపరుస్తూ.... రెండు సంస్థల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**నేటి శుభోదయ :** 70 గ్రాముల గంజాయి స్వాధీనం.. నిందితుడిని అరెస్ట్ చేసిన నాచారం పోలీసులునాచారం. నేటి శుభోదయ) గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని నాచారం పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి సుమారు 70 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు మల్లాపూర్ జనప్రియ లేన్ సమీపంలోని బాలాజీ ధాబా ఎదురుగా, ఎంఎస్ బిర్యానీ షాప్ వద్ద నాచారం పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా వచ్చిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, అతని వద్ద 14 ప్యాకెట్లలో సుమారు 70 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించారు.పోలీసులు నిందితుడిని ముకేష్ చోహన్ (33)గా గుర్తించారు. దాదన్ నోనియా కుమారుడైన ముకేష్ చోహన్ కన్‌స్ట్రక్షన్ లేబరర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మల్లాపూర్‌లోని భవానీ నగర్, ప్రభుత్వ పాఠశాల సమీపంలో నివాసం ఉంటున్నాడని, స్వస్థలం బీహార్ రాష్ట్రంలోని కైమూర్ (భబువా) జిల్లా సోన్హాన్ గ్రామమని పోలీసులు పేర్కొన్నారు.నిందితుడి వద్ద నుంచి 14 ప్యాకెట్లలో ఉన్న సుమారు 70 గ్రాముల గంజాయిని, నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై నాచారం పోలీసులు ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు.నిందితుడిని అరెస్ట్ చేసి వైద్య పరీక్షల అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు పోలీసులు వెల్లడించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, నిల్వ, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను గుర్తించి యువత వాటికి దూరంగా ఉండాలని, గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించాలని నాచారం పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

## చంద్రుపట్ల అంగన్వాడి కేంద్రంలో పోషకార మహోత్సవాలు నిర్వహణ

**కల్లూరు, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** చంద్రుపట్ల సెక్టార్ పరిధిలోని యజ్ఞ నారాయణపురం పంచాయతీ పరిధి లో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా పోషకాహార మాసోత్సవాలు సోమవారం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని అంగనవాడికి క్రమం తప్పకుండా రావాలని తెలిపారు. బాల్యవివాహాలు గ్రామంలో ఉండకూడదని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచనలు చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపసర్పంచ్ రావి సూర్యనారాయణ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అందించే ఆరోగ్య లక్ష్మి, భోజనము ప్రతి ఒక్క పేద బిడ్డకు అందాలని ప్రభుత్వం సూచించిందని తెలిపారు .అదే విధంగా అంగన్వాడీలు ద్వారా అందించే పౌష్టికాహారం లబ్దిదారులకు చేరువయ్యేలా చూసే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సామూహిక సీమంతాల వేడుకలు జరిపి రక్తహీనత నివారణకు తగు చర్యలు తీసుకోవాలని అందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ లక్ష్యం ఒక్కటేనని అందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలని. ప్రీస్కూలు కు చిన్నారులను పంపాలని. నాన్యమైన విద్య అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత అంగన్వాడీ టీచర్లు కరుణ నిర్మల జ్యోతి ఆశ ఆయాలు తల్లులు పిల్లలు గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.




## యువత గుండెల్లో రగిలిన భగత్ సింగ్ విప్లవ జ్వాల

- **సిరికొండ లో CPI(ML) మాస్ లైన్ ఆధ్వర్యంలో 119వ జయంతి వేడుకలు**
- **భగత్ సింగ్ త్యాగం, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు పోరాడాలి.ఈ దేశంలో పాసిజనీ తరిమికొట్టాలి**



**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి , సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** ఇంక్విలాబ్ జిందాబాద్" అనే నినాదం నేటికీ యువతలో స్ఫూర్తిని నింపుతూనే ఉందని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సిరికొండ ధర్పల్లి సంయుక్త మండల కార్యదర్శి★ ఆర్ రమేష్ పిలుపును ఇచ్చారు★ అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి, దేశ స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన అమర వీరుడు సర్దార్ భగత్ సింగ్ ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు.భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా సిరికొండ మండల కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సిరికొండ ధర్పల్లి సంయుక్త మండల కమిటీ★ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా వేడుకలు నిర్వహించారు. తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి పీడీఎస్‌యూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థుల నినాదాలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది.ఈ కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ★ భగత్ సింగ్ కేవలం ఒక స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాదని, యువతలో విప్లవ చైతన్యాన్ని రగిలించిన స్ఫూర్తిదాయక వ్యక్తి అని అన్నారు. బ్రిటీష్ పాలనలోని అణచివేతకు వ్యతిరేకంగా చిన్న వయసులోనే ఉద్యమ బాట పట్టి, దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తుచేశారు. ఉరి త్రాడును ముద్దాడిన యువకిషోరం అన్నారు.కేంద్ర శాసనసభలో భగత్ సింగ్ బాంబు విసిరిన ఘటనను ప్రస్తావిస్తూ.. అది ప్రాణనష్టం కలిగించాలనే ఉద్దేశంతో కాకుండా, బ్రిటీష్ ప్రభుత్వానికి నిరసన స్వరం వినిపించాలనే ఉద్దేశంతో జరిగిన చర్యగా వక్తలు వివరించారు. ఈ కళాశాల ఉపాధ్యాయురాలు ప్రవళిక ప్రసంగించగా, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, మండల నాయకులు ఎస్ కిశోర్, ఎస్ కె సాధుల్లా, ఆర్ సిద్దు, కళాశాల ఉపాధ్యాయురాలు ప్రవళిక కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి.

- **పాఠశాల, ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు.**




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పాత కొత్తగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో బోధన, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల అభ్యసన స్థాయితో పాటు ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు, ల్యాబొరేటరీ సేవలను పరిశీలించారు.ముందుగా చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాలపై వారి అవగాహనను తెలుసుకున్నారు. పదో తరగతి తరగతి గదిలో ఉపాధ్యాయుడు అందుబాటులో లేకపోవడంపై ఆరా తీసిన ఆయన, సరైన సమాధానం లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పదో తరగతి ఫలితాలు, విద్యార్థుల ప్రస్తుత విద్యా ప్రగతిపై వివరాలు తెలుసుకుని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.అనంతరం పాత కొత్తగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ అంకిత్, రోజువారీ ఓపీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ సుమారు 50 నుంచి 60 మంది వరకు ఓపీకి వస్తున్నట్లు అధికారులు తెలిపారు. రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్య సేవలు, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇన్‌పేషెంట్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్ రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలు, మందుల పంపిణీపై ఆరా తీశారు. అనంతరం స్టోర్ రూమ్‌లో మందుల నిల్వలను తనిఖీ చేశారు. మందుల గడువు తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, గడువు ముగిసిన మందులను నిబంధనల ప్రకారం తొలగించాలని ఆదేశించారు. అవసరమైన మందులు, వైద్య పరికరాల కోసం ముందస్తుగా ఇండెంట్ పెట్టి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఒక్కరూ విధులకు సక్రమంగా హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ల్యాబొరేటరీని పరిశీలించిన ఆయన రక్త పరీక్షలు, డెంగ్యూ, మలేరియా నిర్ధారణ పరీక్షల వివరాలను తెలుసుకున్నారు. మలేరియా కిట్లు అందుబాటులో ఉన్నాయని, డెంగ్యూ కిట్ల కోసం ఇప్పటికే ఇండెంట్ పెట్టినట్లు సిబ్బంది తెలిపారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అవసరమైన పరీక్షా కిట్లు, మందులను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో తహసీల్దార్ నాగరాజు, ఎంఈఓ నీరజ, పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి, నర్సులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.కావాలంటే దీనిని ఇంకా కుదించి, దినపత్రికలో ప్రచురించే 250–300 పదాల వార్తా రూపంలో కూడా తయారు చేయవచ్చు.

## అనాథ వృద్ధుడికి అండగా కడాలి నాగరాజు.




**భద్రాచలం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** రెండేళ్లుగా ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ రోడ్డుపక్కన దీనస్థితిలో జీవిస్తున్న ఓ అనాథ వృద్ధుడికి సామాజిక సేవకుడు కడాలి నాగరాజు అండగా నిలిచారు.భద్రాచలం కొత్త మార్కెట్ సమీపంలో సుమారు 70 ఏళ్ల వయస్సున్న పెరుమాళ్ల కృష్ణ గత రెండేళ్లుగా ఎలాంటి ఆదరణకు నోచుకోకుండా నిరాశ్రయుడిగా జీవిస్తున్న విషయం నాగరాజు దృష్టికి వచ్చింది. వృద్ధుడి పరిస్థితిని చూసి చలించిన ఆయన మానవతా దృక్పథంతో స్పందించారు.ఈ మేరకు సోమవారం పెరుమాళ్ల కృష్ణను సరోజినీ వృద్ధాశ్రమంలో చేర్పించి, ఆయనకు సురక్షితమైన ఆశ్రయం కల్పించారు. ఇంతకాలం రోడ్డు పక్కనే ఎండ, వానను ఎదుర్కొంటూ జీవించిన వృద్ధుడికి ఇప్పుడు వృద్ధాశ్రమంలో సురక్షితమైన నీడ లభించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఆపదలో ఉన్న నిరాశ్రయులకు అండగా నిలిచి, వారికి అవసరమైన సహాయం అందించడం ద్వారా కడాలి నాగరాజు మానవత్వాన్ని చాటుకున్నారని స్థానికులు అభినందించారు.

## దేవరయాంజాల్‌లో ఘనంగా హనుమాన్ యూత్ అసోసియేషన్ వినాయక శోభాయాత్ర



**శామీర్‌పేట, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** శామీర్‌పేట డివిజన్ పరిధిలోని దేవరయాంజాల్‌లో శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన 14 రోజుల వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.వినాయక లడ్డూ వేలం పాటలో రూ.4.60 లక్షలకు బాబాగూడకు చెందిన సింగిరెడ్డి దీపక్‌రెడ్డి, సింగిరెడ్డి సాయికిరణ్‌రెడ్డి, సింగిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిలు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్‌రెడ్డితో కలిసి లడ్డూను విజేతలకు అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్నారై కుక్కునూరు వినోద్‌కుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి హాజరయ్యారు. భక్తుల కోసం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాలకు సహకరించిన దాతలను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం డప్పుల మోతలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనల నడుమ భారీ వినాయక శోభాయాత్ర నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా శోభాయాత్ర కొనసాగగా భక్తులు పెద్దఎత్తున పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువత, భక్తులు, గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులను, మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

## పాఠశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం: ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా సోమవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం పాఠశాల ప్రార్థనా సమయంలో విద్యార్థులందరితో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం తెలంగాణ చౌరస్తా లో మానవహారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ... మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు హితవు పలికారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, అవి విద్యార్థుల భవిష్యత్తును, విద్యా ప్రగతిని దెబ్బతీస్తాయని హెచ్చరించారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యసన రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం

- నశా ముక్త్ యువ' కార్యక్రమంలో సత్యశోధక్ పాఠశాలలో ప్రతిజ్ఞ



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** జాతీయ ఆరోగ్య మిషన్ మరియు మత్తు పదార్థాల వ్యసనాల నివారణ మరియు "మేరా యువ భారత్" ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "నశా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యా శాఖాధికారి గారి ఆదేశాల మేరకు సోమవారం సత్యశోధక్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు "నశా ముక్త్ యువ – వ్యసనాలపై యువతరం పోరాటం" (Gen–Z Against Addiction) ప్రతిజ్ఞ చేయడమైనది.వ్యసనాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన మరియు బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలనే సంకల్పంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎలాంటి రూపంలోనైనా మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా వ్యసనాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తామని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని, విద్య మరియు మంచి విలువలకు ప్రాధాన్యతనిస్తూ, వ్యసన రహిత భారతదేశ నిర్మాణంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని సంకల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సు నుంచే చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యం, విద్య, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతల పట్ల చైతన్యంతో ముందుకు సాగాలన్నారు. యువత ఆరోగ్యంగా, బాధ్యతాయుతంగా ఎదిగినప్పుడే బలమైన మరియు అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించగలమని, వ్యసన రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని, వ్యసన రహిత సమాజ నిర్మాణానికి తమ నిబద్ధతను వ్యక్తం చేశారు.

# అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలకు బీజేపీ సన్మానం



**వికారాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా పలు గ్రామాల్లో కేంద్రాల పరిశీలనచిన్నారులు, గర్భిణులు, నవజాత శిశువులకు సేవలందిస్తున్న కార్యకర్తలను అభినందించిన నాయకులువికారాబాద్ జిల్లా నవాబుపేట: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా నవాబుపేట మండలంలోని పలు గ్రామాల్లో అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలను సన్మానించారు. తక్కువ వేతనాలతో ప్రజలకు సేవలందిస్తున్న వారి సేవలను గుర్తించి అభినందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షతన, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు చంద్రకాంత్ సమక్షంలో గంగ్యాడ, గొల్లగూడ, లింగంపల్లి, పులిమామిడి, వట్టిమీనపల్లి, నవాబుపేట, యతిరాజ్‌పల్లి, చిట్టిగిద్ద గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. కేంద్రాల్లోని సౌకర్యాలు, పరిస్థితులను పరిశీలించి అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశ కార్యకర్తలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు అభినయ్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు, ఉపసర్పంచులు, బూత్ అధ్యక్షులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలిజిల్లా కలెక్టర్ దీపక్ తివారి




**వికారాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** వికారాబాద్: ప్రజావాణిలో అందిన 118 దరఖాస్తులతో పాటు పెండింగ్‌లో ఉన్న అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు.అధికారులు, సిబ్బంది మీ ప్రమాణం మొబైల్ యాప్‌లో తప్పనిసరిగా హాజరు నమోదు చేయాలని, విధుల్లో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, డీఆర్‌డీఓ శ్రీనివాస్, డీఆర్‌ఓ స్వర్ణలత, జెడ్పీ సీఈవో సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు హిల్ కాలనీ అభివృద్ధికి చర్యలు.... జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్





**నేరేడ్ మెట్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** శామీర్ పేట డివిజన్ పరిధి లోని జర్నలిస్టు హిల్ కాలనీ శామీర్ పేట లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు సోమవారం మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, వాటర్ వర్క్స్ జీఎం సునీల్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి విద్యుత్ దీపాలు లేకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.వినతిపై స్పందించిన జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ కాలనీలో మౌలిక సదుపాయాలు అవసరమైన ప్రాంతాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గడ్డమీది యాదగిరి, సీనియర్ పాత్రికేయులు ఆల్వాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాములు, సీనియర్ పాత్రికేయులు సునిల్ రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి బొమ్మెర్ల శ్రీకాంత్, సీనియర్ పాత్రికేయులు రమణ, సుక్క రవి, శ్రీధర్, నాగరాజు,మహేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గంగాధర్, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. యువత భవిష్యత్తును కాపాడుకోవాలి

- బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నషా ముక్త భారత్ ప్రతిజ్ఞ, ర్యాలీ







**బోనకల్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** బోనకల్ మండలంలోని వివిధ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్సీ తాతా మధు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, బోనకల్ మండలం మాజీ జెడ్పిటిసి బానోతు కొండ కలిసి వినతిపత్రం అందజేశారు.మండలంలోని గ్రామాల్లో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను గ్రామ పంచాయతీ పరిధిలోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎంపిక ప్రక్రియ కొనసాగితే అర్హులైన పేద కుటుంబాలను గుర్తించేందుకు, స్థానిక సమస్యలను పరిగణనలోకి తీసుకునేందుకు అవకాశం ఉంటుందని వారు తెలిపారు. బోనకల్ మండలంలోని పేద, అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల అభివృద్ధికి అవసరమైన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

# బాన్సువాడలో ఘనంగా జాతీయ సమైక్యతా సదస్సు

- ముఖ్య అతిథిగా హాజరైన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు అమృతం వీర




**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ సిరికొండ , సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** దేశ సమైక్యత, శాంతి, సోదరభావం మరియు మత సామరస్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా (తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు) శ్రీ అమృతం వీరబ్రహ్మం గారు పేర్కొన్నారు.బాన్సువాడలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ గంజ్ వేదికగా మద్రసా అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర.అ) ఆధ్వర్యంలో ముఫ్తీ ఉమర్ బిన్ ఈసా ఖాస్మీ సమక్షంలో నిర్వహించిన "జాతీయ సమైక్యతా సదస్సు" కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ సదస్సుకు అమృతం వీర గారు మరియు టీం సభ్యులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సదస్సులో మాజీ శాసనసభాపతి, స్థానిక శాసనసభ్యులు (MLA) శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు గారు తదితర ప్రముఖులు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ అమృతం వీర గారు మాట్లాడుతూ:"భిన్నత్వంలో ఏకత్వమే మన భారతీయ సంస్కృతికి మూలస్తంభం. దేశ సమైక్యత, సోదరభావం, మత సామరస్యం మరియు పరస్పర గౌరవాన్ని పెంపొందించడం ద్వారానే బలమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ, అన్ని వర్గాల ప్రజలు సామరస్యంగా జీవించేలా చూడటంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలి. సమాజంలో వివక్షత లేకుండా మానవ హక్కులను కాపాడటమే హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రధాన లక్ష్యం" అని తెలియజేశారు.వివిధ మతాల ప్రముఖులు ఒకే వేదికపైకి వచ్చి మత సామరస్య సందేశాన్ని అందించడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు, పాల్గొన్న ప్రజాప్రతినిధులకు మరియు ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో HRCI తెలంగాణ టీం సభ్యులు సుధీర్ కుమార్ నర్సింగ్ బాబు సుధాకర్ రెడ్డి సతీష్ బాబురాజు యాదవ్ చాప శివఅయూబ్ ఖాన్సంతోష్ సింగ్ ఎండి రియాజ్ ఖాజా మొయినుద్దీన్అక్రమ్ హుస్సేన్ మరియు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 100 ఫిర్యాదులు





**నిజామాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 100 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు,అదనపు కలెక్టర్ భుజంగరావు,డీఆర్ఓ గీత,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్,డీఆర్డీఓ సాయన్న,డీపీఓ శ్రీనివాస్,ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో యువజన ఉద్యమాలు

- డివైఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య



**ఇబ్రహీంపట్నం , సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** యాచారం మండల పరిధిలోని మేడిపల్లి మేడిపల్లి గ్రామంలోనిది స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ స్ఫూర్తితో యువజన ఉద్యమాలను నిర్మిస్తామని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య అన్నారు.సోమవారం యాచారం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శిల్ప కలిసి భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1907 సెప్టెంబర్ 28న కిషన్ సింగ్ విద్యావతి దంపతులకు జన్మించారు.చిన్ననాటి నుండే దేశభక్తి అతని నరాలలో నింపుకుంది పసివయసులోనే నేను తుపాకీ నాటితే మొక్కలుగా పెరిగి వేల తుపాకులు ఇస్తుందని ఆయుధాలను దేశ ప్రజలకు పంచి బ్రిటిష్ తెల్ల దొర పైన పోరాడుతానని ఆయన అన్నారు 14 ఏళ్ల వయసులోనే గాంధీ పిలుపుతో సహాయ నిరాకరణ ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు.స్వాతంత్రం వేచి చూస్తే రాదని పోరాడుతూనే వస్తుందని నవ జవాన్ సభలో చేరి యువకులను చైతన్యపరిచి భగత్ సింగ్ ,రాజు గురు సుఖదేవులతో కలిసి పోరాటం చేశారు.1929 బ్రిటిష్ పార్లమెంట్ పైన పొగ బాంబు వేసి భారత ప్రజల ఆకాంక్షను కరపత్రాలు పంచుతూ వినిపించారు చివరకు ఈ దేశ స్వాతంత్రం కోసం1931 మార్చి 23న దేశం కోసం ఉరి కంభం ఎక్కారు ఆయన పుట్టి 119 ఏళ్లు అవుతున్న నిత్యం ప్రజలలో యువకులలో ఆయన స్ఫూర్తి రగులుతూనే ఉంది ఆయన ఈ దేశానికి రాజకీయ స్వాతంత్రం కాదు సమ సమాజం నిర్మాణం కోరుకున్నారు నేటి పాలకులు ఈ దేశంలో మతం కులం పేర్లతో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ యువతను విభజించి పాలిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం యువతి యువకుల ఉపాధి అవకాశాలు కల్పించకుండా యువత శక్తిని దేశానికి వినియోగించకుండా తీవ్ర నిరుద్యోగానికి కారణమవుతున్నారని ఆయన అన్నారు ప్రజా వ్యతిరేక విధానాలపై దేశంలో విద్యా వైద్యరంగంలో జరుగుతున్న అవకతవకలపై భగత్ సింగ్ స్ఫూర్తితో జన్ జీ తరం పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శిల్పా గారు డివైఎఫ్ఐ నాయకులు యాదగిరి లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.రులు పాల్గొన్నారు

# ఘనంగా శంభాజీయూత్ వినాయక నిమజ్జనం

- పెద్ద లడ్డు వేలం పాటలో 45 వేలకు ఎస్ఎంఎస్ బ్రదర్స్ కైవసం.
- చిన్న లడ్డు గ్రహీత 28 వేలకు మాధవ శేఖర్ దక్కించుకున్నారు.
- బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజార్ బిక్షపతి యూత్ ఎదుగుదలపై హర్షం వ్యక్తం





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో శంబాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథునికి సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు.రకరకాల వేషధారణలతో డప్పు దరువులతో డోలు వాయిద్యాలతో బ్యాండ్ భజాలతో కన్నులపండువాగా జరిగింది. అంతకుముందుకు వినాయకుని లడ్డూ వేలం వేయడం జరిగింది ఇట్టి లడ్డును గ్రామానికి చెందిన ఎస్ఎంఎస్ బ్రదర్స్ 45 వేల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. అదేవిధంగా చిన్న లడ్డును అదే గ్రామానికి చెందిన గుర్జని మాధవ శేఖర్ గౌడ్, 28 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజార్ బిక్షపతి కే మహేందర్ జి శ్రీకర్ కె శంకర్ ఏ రాకేష్ శ్రీకాంత్ సన్నీ మాధవ శేఖర్ గౌడ్ బన్నీ బీ కుమార్ బీ సతీష్ ఈ మహేందర్ ఈ శ్రీనివాస్ గ్రామస్తులు యువత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరం పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి







**ఇబ్రహీంపట్నం , సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** సోమవారం రంగారెడ్డి జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యలను విన్నవిస్తూ మొత్తం 89 అర్జీలు సమర్పించారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ప్రజల నుంచి అర్జీలనుస్వీకరించివారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అందుతున్న ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్తితి లేకుండా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణిలో అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి 54 అర్జీలు, ఇతర శాఖలకు సంబంధించి 35 అర్జీలు, మొత్తం 89 అర్జీలు అందాయి. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టి, పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట ప్రజావాణిలో 8 దరఖాస్తుల స్వీకరణ




**కేశంపేట, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** కేశంపేట మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన 19 మంది అధికారులు హాజరయ్యారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరుతూ 8 దరఖాస్తులను సమర్పించారు. అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వాటిని పరిశీలించారు. సంబంధిత శాఖల పరిధిలో ఉన్న సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ప్రజావాణి ద్వారా ప్రజలకు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభించింది. అధికారులు ప్రజల నుంచి వచ్చిన వినతులను నమోదు చేసుకుని, వాటిపై అవసరమైన చర్యలు చేపట్టేందుకు సంబంధిత శాఖలకు సూచనలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

# కీర్తిశేషులు ఇల్లెందుల శంకరయ్య జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం

- అన్నదానం మహాదానం : నంగునూరు సత్యనారాయణ
- ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం : కాంగ్రెస్ నాయకుడు నక్క ఏగొండ గౌడ్



**గజ్వేల్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** సిదిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట ఆంజనేయ స్వామి ఆలయం వద్ద సోమవారం కీర్తిశేషులు ఇల్లెందుల శంకరయ్య జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నక్క ఎగొండ మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయమని అన్నదానం సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్యులను అభినందించారు, కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ మాట్లాడుతూ, అన్నదానం మహాదానమని, పితృపక్షాల సందర్భంగా ప్రతిరోజు దాతల సహకారంతో ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద అల్పాహారం అంగడిపేట ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్నదానం నిర్వహించడం జరుగుతుందని అన్నారు, అనంతరం ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ మా నాన్న జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణ, మల్యాల భద్రయ్య, దొంతుల సత్యనారాయణ, కాశీనాథ్, కైలాస ప్రశాంత్, గందె యాదగిరి, సంతోష్, ఇల్లందుల ప్రమీల, ఇల్లెందుల నరేందర్ సువర్ణ, శ్రీనివాస్ రజని, సురేష్ సుధారాణి, వారి కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ ప్రజావాణిలో 36 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్




**నిజామాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# నిబంధనలు పాటించి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం : సీఐ వెంకటేశ్వరరావు.



**పినపాక, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** పినపాక మండలంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుతంగా ముగియడంపై సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై సురేష్ హర్షం వ్యక్తం చేశారు.వినాయక మండప కమిటీ సభ్యులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను క్రమశిక్షణతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు శాఖకు సహకరించిన అన్ని వినాయక మండప కమిటీలు, నిర్వాహకులు, యువకులు, స్వచ్ఛంద సేవకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఉత్సవాల విజయవంతమైన నిర్వహణకు పోలీసు సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, ఇతర ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయడం వల్లే కార్యక్రమాలు ప్రశాంతంగా పూర్తయ్యాయని సీఐ తెలిపారు.భవిష్యత్తులో కూడా ప్రజలు ఇదే విధంగా పోలీసు శాఖకు సహకరించి పట్టణంలో శాంతి, సామరస్య వాతావరణం కొనసాగించాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ: ఎంఈఓ నాగయ్య.



**పినపాక, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** పినపాక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ అలివేలు చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో సమానత్వ భావన పెంపొందించడంతో పాటు, పాఠశాల పట్ల క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన వైఖరిని పెంపొందించేందుకు ఏకరూప దుస్తులు దోహదపడతాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ చదువులో రాణించాలని కోరారు.విద్యార్థులకు దుస్తులు అందించడంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉచితంగా అందిన యూనిఫాంలను విధిగా ధరించి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యలో ముందుకు సాగాలని సర్పంచ్ అలివేలు కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధియే తమ లక్ష్యం-సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య






**షాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** గ్రామాభివృద్ధియే తమ లక్ష్యమని సంకేపల్లిగూడ గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య పేర్కొన్నారు. సోమవారం సంకేపల్లిగూడ గ్రామ పంచాయతీ లో పాలక వర్గ సమావేశం నిర్వహించిన అనంతరం పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు తో పాటు గడ్డిమందు, పొగ మందును క్రమంగా పిచికారి చేయిస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. త్వరలోనే డ్రైనేజి పనులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, ఉప సర్పంచ్ గణపురం ప్రభాకర్, వార్డు సభ్యులు సంతోష, నరేందర్ గౌడ్, సత్తయ్య, జీవ వైవిధ్య కమిటీ సభ్యులు శివ రాములు, పంచాయతీ కార్యదర్శి ఫయాజ్, ప్రధానోపాధ్యాయులు ఎం. ఎల్. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మల్లెపల్లి బాలుర డిగ్రీ కళాశాలకు అన్ని వసతులు కల్పించాలి

- విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టాలి... కలెక్టర్ కోయ శ్రీహర్ష





**మంథని, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** మంథని మల్లెపల్లి బాలుర డిగ్రీ కళాశాలను స్థానిక బాలుర పాఠశాల ఆవరణలోకి మార్చిన నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తరగతి గదులు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఫర్నిచర్ తదితర అవసరాలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.విద్యార్థుల విద్యాభ్యాసానికి అనుకూలమైన వాతావరణం కల్పించేలా అవసరమైన వసతులను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్డీవో, సురేష్ మున్సిపల్ కమిషనర్ మనోహర్, తాసిల్దార్ ఆరిఫోద్దిన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి కేరాఫ్ ఇందూరు బల్దియా....

- కార్పొరేషన్ బడ్జెట్లో కోట్లు..పనులు మాత్రం శూన్యం..
- ప్రభుత్వం,మేయర్,పీసీసీ అందరూ కాంగ్రెస్సే....
- అయినా అభివృద్ధి ఎక్కడా..
- బల్దియాపై పోరు ఉద్యమంలో ఎమ్మెల్యే ధన్పాల్ ఫైర్....
- ర్యాలీగా కార్పొరేషన్ కార్యాలయానికి ఎమ్మెల్యే..కార్పొరేటర్లు....
- తీవ్ర ఉద్రిక్తత..కార్యాలయం ముందు బైఠాయింపు..








**నిజామాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా నిజామాబాద్ కార్పొరేషన్ మారిందని,ప్రతి బడ్జెట్ మీటింగ్ లో కోట్లు కేటాయిస్తారు కానీ పనుల కోసం రూపాయి ఖర్చు చేయడం లేదని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మండిపడ్డారు.ఎమ్మెల్యేతో పాటు బీజేపీ కార్పొరేటర్లు సోమవారం నగరంలోని ధర్నా చౌక్లో బీజేపీ పోరు ఉద్యమం చేపట్టింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....అభివృద్ధి కోసం ఒక ఎమ్మెల్యే గా ఉండి కూడా ధర్నా చేస్తున్నానంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు.కార్పొరేషన్లు 150 కోట్ల ఆదాయం,94 కోట్ల మిగులు బడ్జెట్ ఉన్నా ఒక్క రూపాయి ఖర్చు చేయకపోవడం సిగ్గుచేటన్నారు.పదేళ్లు బీఆర్ఎస్ పాలించినా..మేయర్ వాళ్లే ఉన్నా అభివృద్ధి చేయలేకపోయింది.ప్రస్తుతం కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తుందని విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ అభివృద్ధి కొరకు 200 కోట్లు మంజూరు చేస్తామని చెప్పి ఇప్పటివరకు విడుదల చేయలేరన్నారు.ప్రభుత్వంలో ఉండి కూడా ఇక్కడి మేయర్ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారన్నారు.నిజామాబాద్ ప్రజలకు నిధులు కాగితాలపై కనిపించడం అవసరం లేదు.ఆ నిధులతో చేసిన రోడ్డు కనిపించాలి,నిర్మించిన డ్రైనేజీలు కనిపించాలి,వెలిగే దీపాలు కనిపించాలన్నారు.కమిషనర్ కు అనేకసార్లు కలిసి లేఖలు అందించినా స్పందించకపోవడం తగదన్నారు.బడ్జెట్ లో డివిజన్ల అభివృద్ధి కొరకు 35 కోట్లు కేటాయించినా..ఇప్పటి వరకు ఒక్క డివిజన్ కు కూడా రూపాయి కేటాయించలేదన్నారు.అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి మాట్లాడుతూ....ఇందూరు అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలన్నారు.ఎమ్మెల్యే,ఎంపీ కలిసి నిధులు తీసుకొస్తారన్నారు.రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని పథకాల్లో కేంద్రం వాటా ఉందన్నారు.మాధవ నగర్ వంతెనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు నిలిచిపోయాయన్నారు.ఇందూరు అభివృద్ధి కొరకు గెలిచిన ఎమ్మెల్యేకు నిధులు ఇవ్వకుండా ఓడిన షబ్బీర్ అలీకి,మహేష్ కుమార్ గౌడ్ కి పెత్తనం ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. కార్పొరేషన్ ముట్టడి.... ఉద్రిక్తత....బల్దియా సమస్యల పరిష్కారానికి,కమిషనర్ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ధర్నాచౌక్ లో ధర్నా అనంతరం కార్పొరేషన్ కార్యాలయ ముట్టడికి బయలుదేరారు.ఈ నేపథ్యంలో పోలీసులు,ఎమ్మెల్యే,బిజెపి కార్పొరేటర్లు మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.పోలీసులు అడ్డుకోవడంతో ఎమ్మెల్యే ధన్పాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కమిషనర్ వచ్చే వరకు జరిగేది లేదని హెచ్చరించి బైఠాయించారు.అనంతరం కమిషనర్ దిలీప్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు 28 మంది,సీనియర్ నాయకులు,మండల అధ్యక్షులు,కార్యకర్తలు,ఆయా మోర్చాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# నూతన ఆసరా పింఛన్ల మంజూరు కోసం పెట్టుకున్న దరఖాస్తుల పరిశీలన

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం అర్హులైన వారందరికీ పింఛన్లు
- ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయి ఆరుట్ల ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరుకు నరసింహగౌడ్



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** మంచాల మండలం ఆరుట్ల గ్రా మంలో నూతనంగా ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నవి తంతువులు వృద్ధులు గీత కార్మి కుల వికలాంగుల నివాసాల వద్ద కు వెళ్లి విచారణ చేపట్టిన అధి కారులు పంచాయతీరాజ్ శాఖ మంచాల మండలం ఏఈ మల్లారెడ్డి ఆరుట్ల గ్రామపంచా యతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరుకు నరసింహగౌడ్ ఈ సందర్భంగా అధికారి మల్లారెడ్డి మాట్లాడుతూ పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తు దారుడి ఇంటికి వెళ్లి వారి పూర్తి వివరాలు తెలుసుకుంటూ దరఖాస్తు చేసుకున్న పత్రాలను పరి శీలిస్తున్నాం అనిఅన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ఆసరా పింఛన్లుమంజూరయ్యేలా.పనిచేస్తున్నాం అని అన్నారు. ఈసందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరుకు నరసింహగౌడ్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం ప్రజలవద్దకే అధికారులు వెళ్లివారి వివరాలు తెలుసుకొని అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభు త్వ లక్ష్యం అని అన్నారు.పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదారుడు అధికారు లకు సహకరించి పూర్తి వివరాలు చెప్పాలి అని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులైన వారి అందరికీ ఆసరా పింఛన్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్ర మం లో శ్రీ మహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ అధ్యక్షుడు అంతటి రాజు గౌడ్ గ్రామపంచాయతీ కారోబార్ సాతిరి శంకరయ్య పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రా ద్వారా డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుకై లబ్ధిదారుల ఎంపిక




**నిజామాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** నిజామాబాద్ నార్త్ మండలం పరిధిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమీపంలో గల రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు కోసం సోమవారం మున్సిపల్ సిటిజన్ సర్వీస్ సెంటర్ భవనంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ లక్కీ డ్రా నిర్వహించారు.నగర మేయర్ కూరగాయల ఉమారాణి,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ ల పర్యవేక్షణలో ఈ లాటరీ ప్రక్రియ జరిగింది.ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ అర్హత కలిగిన వారి పేర్లను అందరి సమక్షంలో డ్రా తీస్తూ లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించారు.ఎలాంటి పొరపాట్లు,అనుమానాలకు తావు లేకుండా వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు,అర్హులుగా ఖరారైన దరఖాస్తుదారుల సమక్షంలో,వీడియోగ్రఫీ చిత్రీకరణ మధ్య పూర్తి పారదర్శకంగా లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను విజయవంతంగా జరిపించారు.ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎస్టీ లకు 6 శాతం,ఎస్సీలకు 17 శాతం,మైనారిటీలకు 12 శాతం,దివ్యాంగులకు 5 శాతం చొప్పున రిజర్వేషన్లను అమలు చేస్తూ లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేస్తూ పేర్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ బి.చంద్రశేఖర్,హౌసింగ్ ఈ.ఈ జె.రాజ్యలక్ష్మి ,నార్త్ తహసీల్దార్ హరి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.కాగా లాటరీ ద్వారా రెండు పడక గదుల ఇల్లు కేటాయించబడిన లబ్ధిదారులు తీవ్ర హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ,ప్రభుత్వానికి కృతజ్ఞతలు ప్రకటించారు.

# డ్రగ్స్ నిషేధంపై అవగాహన ర్యాలీ,ప్రతిజ్ఞ






**నిజామాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,మేరా యువభారత్,విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నశాముక్త యువ వికసితభారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల,కళాశాలలో "నా ఆరోగ్యమే నా గర్వకారణం" అనే నినాదంతో నిర్వహించడం జరిగింది.సోమవారం ఎస్ ఎస్ ఆర్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు హాజరయ్యారు.ముందుగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మేరా యువభారత్ నశాముక్త వికసిత్ భారత సంకల్ప అభియాన్ పురస్కరించుకొని డ్రగ్స్ నిషేధంపై ప్రతిజ్ఞ,అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....యువత వారి వ్యక్తిగత జీవితాన్ని మత్తు పదార్థాలకు బానిసలై కోల్పోతున్నారని ఏ సందర్భంలోనైనా ఎటువంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని అన్నారు.మత్తు పదార్థాలు లేని భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములమై కట్టుబడి ఉండాలని అంతేకాకుండా ప్రతి ఒక్కరి కుటుంబం స్నేహితులు బంధువులు పొరుగువారు అందరూ మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.వికసిత భారత్ కోసం నషాముక్త యువత అనే సంకల్పాన్ని నెరవేర్చడంలో ప్రతి ఒక్కరి సహకారాన్ని అందించాలని కోరారు.ప్రతి ఒక్కరూ జీవితంలో ఉత్తమ నైతిక విలువలను పాటిస్తూ మత్తు పదార్థాలు లేని జీవితాన్ని గడపాలని సమాజంలోని ప్రతి ఒక్కరికి అవగాహన కలిగిస్తూ చైతన్యవంతమైన సాధికారత కలిగిన మరియు నశాముక్త భారత దేశ నిర్మాణానికి నిరంతరం కృషి చేయాలని డ్రగ్స్ రహిత భారతదేశం కోసం పాటుపడాలన్నారు.ముఖ్యంగా ప్రొఫెషనల్ కాలేజీలు,ఇంజనీరింగ్ కళాశాలలో యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు ప్రతిరోజు వారిని గమనిస్తూ ఉండాలన్నారు.అదేవిధంగా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో నషాముక్త యువ ఫర్ వికసితభారత్ సంకల్పబియాన్ పై విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డిఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ....యువత కోసం 100 ఆదివారాలు ప్రత్యేకంగా పని చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని వారి బంగారు భవిష్యత్తు చేతులారా నాశనం చేసుకోవద్దని మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని అన్నారు.అదేవిధంగా మానసిక వ్యాధులు ఉన్నవారు టోల్ ఫ్రీ నెంబర్ 14416కు కాల్ చేసి జిల్లా సైకియాట్రిస్ట్ ద్వారా సలహాలు సూచనలు చికిత్స పొందాలని తెలియజేశారు.ఈ సందర్భంగా మానసిక వ్యాధుల నిపుణులు డాక్టర్ రవితేజ మాట్లాడుతూ..తీవ్రవాద దేశాల నుండి మత్తు పదార్థాలను గంజాయిని భారత దేశంలోకి రహస్యంగా చేరవేస్తున్నారని ప్రతి ఒక్క యువత అప్రమత్తంగా ఉండి మత్తు పదార్థాలకు గంజాయికి బానిస కాకుండా ఉండాలన్నారు.స్మోకింగ్ డ్రింకింగ్ మత్తు పదార్థాలు డ్రగ్స్ ఆల్కహాల్ లాంటి వ్యసనాలకు బానిసలైన ఎవ్వరైనా జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నిర్వహించే డి అడిక్షన్ సెంటర్ కి రిఫర్ చేయాలని,ఉచిత చికిత్స అందిస్తున్నామని దీన్ని అందరూ ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.నశాముక్త యువ వికసిత భారత్ సంకల్ప అభియాన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి రవికుమార్,డి ఐ ఓ డాక్టర్ అశోక్,జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ సికందర్ నాయక్,ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకన్న,ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ నవ్య,ఎయిడ్స్ అండ్ లెప్రసీ మెడికల్ అధికారి డాక్టర్ భార్గవి,విహెచ్ఎమ్పిహెచ్ డాక్టర్ శిఖరా,డిప్యూటీ డెమో దుర్గారావు,డిహెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు,డిపిఎమ్ఓ సుధాకర్, ఎస్ ఎస్ ఆర్ కళాశాల అధినేత మారయ్య గౌడ్,కళాశాల విద్యార్థిని విద్యార్థులు,వివిధ స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు,వైద్య సిబ్బంది,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# యూత్ లీడర్‌షిప్ అవార్డుకు సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ ఎంపిక

- **ట్రికాల్ వాయిస్ సీఈఓ అజయ్, బీజేపీ స్టేట్ అడ్వైజర్ ఆశిష్ చేతుల మీదుగా చంద్రశేఖర్ అవార్డును ప్రదానం**






**తలకొండపల్లి, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్‌కు ప్రతిష్టాత్మక యూత్ లీడర్‌షిప్ అవార్డు లభించింది.హైదరాబాద్‌లోని నారాయణగూడ కేఎంఐటీ సర్దార్ పటేల్ ఆడిటోరియంలో ట్రికాల్ వాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ కాన్క్లేవ్–2026 అవార్డుల కార్యక్రమంలో చంద్రశేఖర్‌ను ఈ అవారుకు ఎంపిక చేశారు.ట్రికాల్ వాయిస్ సీఈఓ అజయ్, బీజేపీ స్టేట్ అడ్వైజర్ ఆశిష్ చేతుల మీదుగా చంద్రశేఖర్ అవార్డును అందుకున్నారు.చిన్న వయసులోనే పెద్ద గ్రామానికి సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు ఆయనను అభినందించారు.ఈ సందర్భంగా ఆశిష్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి దేశం పట్ల బాధ్యత, ప్రేమ, సేవాభావంతో పనిచేయాలని అన్నారు.పదవిని హోదాగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని చంద్రశేఖర్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రికాల్ వాయిస్ సీఈఓ అజయ్, ఆశిష్, తిరుపతి రెడ్డి, నాగిళ్ల రమేష్, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జినుకుంట్ల భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయాసిస్ విద్యార్థిని 'వి. లాస్య శ్రీ'కి కరాటేలో స్వర్ణ పతకం: రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**శంషాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** స్థానిక ఓయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు చెందిన విద్యార్థిని వి. లాస్య శ్రీ కరాటే పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. ఇటీవల నిర్వహించిన 70వ ఎస్ జి ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా కరాటే ఛాంపియన్‌షిప్‌లో భాగంగా అండర్–17 (40 కిలోల లోపు) విభాగంలో పోటీపడిన లాస్య శ్రీ, ప్రత్యర్థులపై విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ విజయంతో ఆమె రాబోయే రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు అర్హత సాధించింది. జిల్లాస్థాయిలో అద్భుత ప్రదర్శనతో స్వర్ణ పతకం సాధించిన లాస్య శ్రీని పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రవలిక రెడ్డి, కరాటే కోచ్ ఈ. శివ పవార్, క్రీడా విభాగపు ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఇదే రకమైన ప్రతిభను చాటి, పాఠశాలకు మరియు జిల్లాకు మరింత మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు



# చెట్టుకు ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య

- **నాగర్‌కుంటలో విషాద ఘటన**



**షాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** షాబాద్ మండలం నాగర్‌కుంట గ్రామానికి చెందిన చిర్ర సునీల్ (21) అనే ప్రైవేట్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది షాబాద్ ఇన్స్పెక్టర్ చెన్నారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 27న ఉదయం సుమారు 10 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన సునీల్ రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టారు.ఈ క్రమంలో నాగర్‌కుంట రోడ్డులోని మోడల్ స్కూల్ సమీపంలో అడ్వకేట్ సత్యనారాయణకు చెందిన భూమిలోని చెట్టుకు ఉరివేసుకున్న స్థితిలో సునీల్ కనిపించాడు. కుటుంబ సభ్యులు అతడిని కిందకు దించి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.ఈ ఘటనపై శాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నాటేది తక్కువ.. నరికేది ఎక్కువ

- **అటవీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**





**వికారాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: మండలంలో పచ్చని చెట్ల నరికివేతపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. చెట్ల పెంపకంపై శ్రద్ధ చూపాల్సిన అటవీ శాఖ అధికారులు అక్రమ కలప రవాణా, విక్రయాలపై తగిన చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు కలప వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండానే చెట్లను నరికి ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో సెలవు రోజుల్లోనూ కలప తరలింపు కొనసాగుతోందని, సమాచారం అందించినప్పటికీ అధికారులు స్పందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కలప వ్యాపారులు, అధికారుల మధ్య కుమ్మక్కు ఉందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.మండలంలో చెట్ల నరికివేతపై సమగ్రంగా పరిశీలించి, అనుమతులు లేకుండా చెట్లను నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అటవీ సంపదను కాపాడాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

# పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

- **విద్యార్థుల ఆరోగ్యమే మహాభాగ్యం: జానకిరాం చౌహాన్**



**వికారాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని దిశా కమిటీ సలహాదారు జానకిరాం చౌహాన్ అన్నారు. కుల్కచర్ల మండలంలోని పలు పాఠశాలలను సందర్శించిన ఆయన, స్వచ్ఛ విద్యాలయాల నిర్వహణను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం సేవా సంపర్క్ అభియాన్‌లో భాగంగా కుల్కచర్లలో అంగన్వాడీ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య, ఉపసర్పంచ్ విజయ్, బీజేపీ నాయకులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వేతో రైతు పంటకు భరోసా

- ఈ నెల 30లోగా రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి



**షాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** షాబాద్ మండలం తాళ్లపల్లి గ్రామంలో డిజిటల్ క్రాప్ సర్వే (ఆన్‌లైన్ పంట నమోదు) ప్రక్రియను గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి శివ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాలంటీర్‌తో కలిసి రైతుల సాగు భూములను సందర్శించి, పొలాల్లో సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు.డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పంటల నమోదు ఆధారంగానే ప్రభుత్వం పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు.తాళ్లపల్లి క్లస్టర్ పరిధిలోని ప్రతి రైతు ఈ నెల 30వ తేదీలోగా రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.

## ప్రజావాణిలో 11 అర్జీలు స్వీకరణ

- ఎంపిడిఓ శ్రీజా రెడ్డి



**మంథని, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 11 దరఖాస్తులు స్వీకరించినట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కే. శ్రీజారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు 3 , రెవెన్యూకు 5 , ఇరిగేషన్ 1, ఆర్ అండ్ బి 1, పంచాయతీరాజ్ కు 1 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీఓ శ్రీజ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు 13 మంది పాల్గొన్నారు.

## నేడు వేములనర్వలో జీవనోపాధి సేవా కేంద్రం ప్రారంభం

**కేశంపేట, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** కేశంపేట మండల పరిధిలోని వేములనర్వ గ్రామంలో ఉదయం 9.30 గంటలకు జీవనోపాధి సేవా కేంద్రం ప్రారంభం కానుంది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. రైతులు, మహిళలు, యువత, గ్రామీణ కుటుంబాలకు అవసరమైన వ్యవసాయ, పశుసంవర్ధక, జీవనోపాధి సేవలను ఒకే వేదిక ద్వారా అందించడమే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు అవసరమైన వ్యవసాయ సామగ్రి, సాంకేతిక సేవలు అందుబాటులోకి రానున్నాయి. అలాగే విత్తనాల నర్సరీ, సామూహిక సేవా కేంద్రం, ఇన్‌పుట్ దుకాణం, పశువైద్య సేవలు తదితరాలను సమన్వయం చేయనున్నారు. రైతులు పండించిన ఉత్పత్తులకు విలువ జోడింపు, ప్రాసెసింగ్, మార్కెట్ అనుసంధానం కల్పించడం ద్వారా ఆదాయం పెంచేందుకు చర్యలు చేపట్టనున్నారు. మహిళలు, యువతకు స్థానికంగా ఉపాధి, జీవనోపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థిరత్వానికి కేంద్రం దోహదపడనుంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి రైతులు, మహిళలు, యువత, గ్రామస్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## కాకునూరు దేవస్థాన భూములపై సమగ్ర సర్వేకు వినతి

- 58 ఎకరాల భూముల రికార్డులు పరిశీలించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం



**కేశంపేట్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** కేశంపేట మండలం కాకునూరు గ్రామంలోని శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన సుమారు 58 ఎకరాల భూమిని పూర్తి స్థాయిలో సర్వే చేసి, రెవెన్యూ రికార్డులను పరిశీలించాలని కోరుతూ ఉప సర్పంచ్ జట్టూరి జయమ్మ, వార్డు సభ్యులు, దేవస్థాన కమిటీ సభ్యులు సోమవారం కేశంపేట తహసీల్దార్‌కు సంయుక్తంగా వినతిపత్రం సమర్పించారు. దేవస్థానానికి సంబంధించిన భూముల్లో పలు సర్వే నంబర్లు ఉన్నట్లు పాత దేవాదాయ శాఖ రికార్డుల్లో నమోదై ఉన్నాయని తెలిపారు. మొత్తం భూమిని అధికారికంగా సర్వే చేసి సర్వే నంబర్లు, విస్తీర్ణం, హద్దులను నిర్ధారించాలని కోరారు.అలాగే ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన పహాణీ, అదంగల్, ఆర్ఓఆర్, మ్యూటేషన్ తదితర రెవెన్యూ రికార్డులను పరిశీలించి భూములు ప్రస్తుతం ఎవరి పేరులో, ఎవరి ఆధీనంలో ఉన్నాయో నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు. దేవస్థాన భూముల్లో కొంత భాగం ఇతరుల పేర్లపై బదలాయింపు లేదా పేరుమార్పు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యంగా సుమారు పది ఎకరాల భూమికి సంబంధించిన పేరుమార్పులపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.దేవస్థాన భూములు ఇతరుల పేర్లకు అక్రమంగా బదలాయింపు జరిగినట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని, సంబంధిత దేవాదాయ శాఖ అధికారులకు నివేదించాలని కోరారు. సర్వే అనంతరం దేవస్థాన భూముల వివరాలతో సమగ్ర నివేదిక రూపొందించి ఉన్నతాధికారులకు పంపించాలని ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, దేవస్థాన కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై అవగాహన కార్యక్రమం.



**పినపాక, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందు గల జివిఆర్ ఫంక్షన్ హాల్ నందు పినపాక, మణుగూరు, అశ్వాపురం, కరకగూడెం మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంఈఓలు, వివిధ శాఖల అధికారులకు వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్‌డీఓ రవి హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత ప్రభావం ఒక మోస్తరుగా పెరిగే అవకాశం ఉందని, భూగర్భ జలాల సంరక్షణ లక్ష్యంగా ప్రతి నీటి బిందువును ఒడిసి పట్టుకునే క్రమంలో ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ప్రభుత్వ పథకాలు అమలు కావడానికి అధికారుల పర్యవేక్షణ ఎంత అవసరమో ప్రజల సహకారం అంతే అవసరమని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ నూతన పద్ధతుల్లో నిర్మించుకుంటే భూగర్భ జలాల పెంపుకు దోహదం చేసే విధంగా నిర్మించడానికి ప్రభుత్వం సన్నద్ధంగా ఉన్నదని, ప్రతి 100 మీటర్లకు ఒక నూతన పద్ధతిలో డ్రైనేజీ నిర్మాణ పనులు చేయవచ్చని సూచించారు. వన సంరక్షణ ఎంతో విలువైనదని జనాభా సంఖ్య విపరీతంగా పెరుగుతున్న మూలాన కలుషిత వాతావరణం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వీటిని అరికట్టాలంటే వృక్షాలను పెంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ప్రతి పంచాయతీలో స్థానిక సెక్రటరీ సహాయంతో ప్రజల అవసరాలు, ఓటర్ల వివరాలు, గ్రామంలోని సమస్యలను గుర్తించటం వాటన్నిటిని పరిష్కరించే దిశగా అధికారుల సహకారంతో ప్రజాప్రతినిధులు కృషి చేయాలని తద్వారా ఎన్నుకున్న ప్రజలకు, ఇచ్చిన వాగ్దానాలకు న్యాయం చేసేవారు చేసిన వారు అవుతారని అన్నారు.గ్రామాల అభివృద్ధికి ఖచ్చితమైన ప్రణాళికతో, ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

## గోదావరి పుష్కరాల పనులు వేగవంతం చేయాలి

- భూసేకరణను సకాలంలో పూర్తి చేయాలి...
కలెక్టర్ కోయ శ్రీహర్ష





**మంథని, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** మంథని పట్టణంలో గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టనున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.సోమవారం మంథనిలో జిల్లా కలెక్టర్ పర్యటించి గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణ పనులు, గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులు, పుష్కరాల కోసం చేపట్టాల్సిన భూసేకరణ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో సంబంధిత అధికారులు, రైతులతో పుష్కరాల అవసరాలకు సంబంధించిన ఎండోమెంట్, ఇరిగేషన్ భూసేకరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని మంథనిలో అవసరమైన అభివృద్ధి పనులను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. పుష్కరాల కోసం అవసరమైన భూమిని త్వరితగతిన సేకరించి, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అంశాలను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూసేకరణకు సంబంధించి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకుంటూనే, పుష్కరాల పనులకు అవసరమైన భూమిని సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఎండోమెంట్, ఇరిగేషన్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.★పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి★గోదావరి పుష్కర ఘాట్ల అభివృద్ధికి సంబంధించిన పనులను త్వరగా ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రహదారులు, పార్కింగ్ తదితర సౌకర్యాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.పుష్కరాల సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు గోదావరి తీరానికి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల రాకపోకలకు అనుగుణంగా ఘాట్ల అభివృద్ధి, రహదారుల అనుసంధానం, వాహనాల పార్కింగ్, భద్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.★గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయాలి★మంథనిలోని గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులను కూడా త్వరగా ప్రారంభించి, అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎండోమెంట్ శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, భూసేకరణకు సంబంధించిన అంశాలను వెంటనే పరిష్కరించి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పుష్కరాల పనులకు సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయం పెంచి, ప్రతి పనికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో ఆర్డీవో, సురేష్ మున్సిపల్ కమిషనర్ మనోహర్, తాసిల్దార్ ఆరిఫోద్దిన్, సంబంధిత శాఖల అధికారులు, ఆర్డీఓ కార్యాలయ అధికారులు, ఎండోమెంట్, ఇరిగేషన్ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కవితను కలిసిన మండల అధ్యక్షుడు వద్దె సాయి

- తలకొండపల్లి మండల సమస్యలను కవిత దృష్టికి తీసుకెళ్లిన వద్దె సాయి
- వెల్జాల్ గ్రామ సమస్యలపై సుదీర్ఘ చర్చ,స్వచ్ఛందంగా పరిష్కరిస్తామని హామీ





**తలకొండపల్లి, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల సమస్యలను టీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత దృష్టికి మండల అధ్యక్షుడు వద్దె సాయి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కవితతో చర్చించారు.ముఖ్యంగా వెల్జాల్ గ్రామంలో నెలకొన్న సమస్యలను వద్దె సాయి సుదీర్ఘంగా కవిత దృష్టికి తీసుకెళ్లారు.గ్రామంలో తాగునీటి సమస్య, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, మినీ వాటర్ ట్యాంకుల ఏర్పాటు తదితర మౌలిక వసతుల అవసరాలను వివరించారు.గ్రామ సమస్యలపై స్పందించిన కవిత.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు వద్దె సాయి తెలిపారు. ప్రభుత్వానికి అతీతంగా, పార్టీ తరపున స్వచ్ఛందంగా గ్రామంలో పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించి అవసరమైన సహాయం అందిస్తామని కవిత హామీ ఇచ్చారని పేర్కొన్నారు.ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ, వెల్జాల్‌తో పాటు తలకొండపల్లి మండలంలోని ఇతర గ్రామాల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఇంచార్జ్ రవి రాథోడ్, యువ నాయకుడు పులిజాల రామ్ (సుల్తాన్ ) పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కవితను కలిసిన మండల అధ్యక్షుడు వద్దె సాయి

- తలకొండపల్లి మండల సమస్యలను కవిత దృష్టికి తీసుకెళ్లిన వద్దె సాయి
- వెల్జాల్ గ్రామ సమస్యలపై సుదీర్ఘ చర్చ,స్వచ్ఛందంగా పరిష్కరిస్తామని హామీ



**తలకొండపల్లి , సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల సమస్యలను టీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత దృష్టికి మండల అధ్యక్షుడు వద్దె సాయి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కవితతో చర్చించారు.ముఖ్యంగా వెల్జాల్ గ్రామంలో నెలకొన్న సమస్యలను వద్దె సాయి సుదీర్ఘంగా కవిత దృష్టికి తీసుకెళ్లారు.గ్రామంలో తాగునీటి సమస్య, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, మినీ వాటర్ ట్యాంకుల ఏర్పాటు తదితర మౌలిక వసతుల అవసరాలను వివరించారు.గ్రామ సమస్యలపై స్పందించిన కవిత.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు వద్దె సాయి తెలిపారు. ప్రభుత్వానికి అతీతంగా, పార్టీ తరపున స్వచ్ఛందంగా గ్రామంలో పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించి అవసరమైన సహాయం అందిస్తామని కవిత హామీ ఇచ్చారని పేర్కొన్నారు.ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ, వెల్జాల్‌తో పాటు తలకొండపల్లి మండలంలోని ఇతర గ్రామాల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఇంచార్జ్ రవి రాథోడ్, యువ నాయకుడు పులిజాల రామ్ (సుల్తాన్ ) పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఫ్యామిలీ జోలికొస్తే నాలుక చీరేస్తాం

- అరవింద్ ఎంపీ గా గెలవడం నిజామాబాద్ జిల్లా దురదృష్టం
- బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి





**నిజామాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అంటేనే హాఫ్ నాలెడ్జి అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు.నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....అహంకారం,అవినీతి,అబద్దానికి ఆంగి లాగు తొడిగితే అది అరవింద్ అసలు రూపమని ఎద్దేవా చేశారు.అయ్యపేరు చెప్పుకుని 2004 లో కాంగ్రెస్ బీ ఫామ్ లు అమ్ము కున్న అవినీతి బాగోతాలు అరవింద్ మూటగట్టు కున్నాడని ఆయన అన్నారు.సీఎం రేవంత్ రెడ్డిని పగలు పొట్టోడు అని తిడతాడు,రాత్రి పోయి పొర్లు దండలు పెడతడు అని ఆయన వ్యాఖ్యానించారు.అరవింద్ ఎంపీ గా గెలవడం నిజామాబాద్ జిల్లా దురదృష్టమన్నారు.బనకచర్లను జనకచర్ల అనే అరజ్ఞాని అరవింద్ అని,నిజామాబాద్ కు నయాపైసా తేలేని చేతకాని దద్దమ్మ అని,అలాంటి చవట సన్నాసి అరవింద్ కు రాష్ట్రం తెచ్చిన కేసీఆర్ గురించి మాట్లాడే స్థాయి ఉందా? అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు.రేవంత్ పేటీఎం బ్యాచ్ సభ్యుడు అరవింద్ అని,కాంగ్రెస్ తో పోరాడే శక్తి లేక కేసీఆర్ ను తిడుతుండు అని ఆయన ఎద్దేవా చేశారు.తెలంగాణ ఉద్యమంలో అరవింద్ పాత్ర అణా పైసా కూడా లేదన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు పై ఇంకెంత కాలం విషం కక్కుతారని ప్రశ్నించారు.చిల్లర రాజకీయాలకు,రోత మాటలకు అరవింద్ అడ్డాగా మారిండని ఆయన విమర్శించారు.అరవింద్ నువ్వే ఒక చార్లెస్ శోభరాజ్ వి,నీ పార్టీకి చెందిన ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఒక దావూద్ ఇబ్రహీం అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.అరవింద్ ఒక డ్రగ్స్ స్మగ్లర్ అని,రాకేష్ రెడ్డి ఒక ఎర్ర చందనం,దొంగ బంగారం స్మగ్లర్ అని ఆయన ఎద్దేవా చేశారు.అరవింద్ కాదు రాబంధు అని,అతడి ఇంటి పేరు ధర్మపురి కాదు,ధర్మానికి ఉరి అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు.అరవింద్ రైతు ద్రోహి.తెలంగాణ ఉద్యమంలో అరవింద్ కుటుంబం ఎక్కడుందని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి మౌత్ స్పీకర్ గా అరవింద్ మారాడని ఆయన పేర్కొంటూ కేసీఆర్ ఫ్యామిలీని విమర్శించే స్థాయా నీది? అని మండిపడ్డారు.కేసీఆర్ ది ఉద్యమ కుటుంబం.కేసీఆర్ భూములపై సీఎం రేవంత్ రెడ్డి ఏ అబద్దాలు చెప్పిండో అవే అబద్దాలు అరవింద్ కూడా చెప్పిండన్నారు.రేవంత్ రెడ్డి,బండి సంజయ్,అరవింద్ లు తెలంగాణ వాదులు కాదు అని,తెలంగాణ రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న అంటు వ్యాధులు అని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు.కేసీఆర్ కాలిగోటికి సరిపోని సన్నాసి అరవింద్ అని ఆయన అన్నారు.కేసీఆర్ ఫ్యామిలీ జోలికొస్తే నాలుక చీరేస్తాం అని జీవన్ రెడ్డి హెచ్చరించారు.నిజామాబాద్ జిల్లాలో పసుపు రైతులను నిలువునా ముంచిన ద్రోహి అరవింద్ అని,బీజేపీ,కాంగ్రెస్ ల ఓట్ల రాజకీయాలతో పసుపు రైతులు పరేషాన్ అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పసుపు రైతులకు కాంగ్రెస్ కుచ్చు టోపీ పెట్టి రచ్చకీడ్చిందని,బీజేపీ బేకార్ మాటలతో బజారుకీడ్చిందని ఆయన అన్నారు.బట్టేబాజ్ మాటలు చెప్పి బాండ్ పేపర్ రాసిచ్చి రెండు సార్లు ఓట్లు వేయించుకున్న ఎంపీ అరవిందు పసుపు రైతుల బాధలు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు.పసుపుకు మద్దతు ధరలు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఎందుకు రైతులకు అండగా నిలవడం లేదన్నారు.నోటి దురద మాటలతో కేసీఆర్ ఫ్యామిలీపై విషం కక్కుతున్న అరవింద్ భరతం పట్టడానికి గులాబీ సైన్యం సిద్దంగా ఉందని జీవన్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మన్ విఠల్ రావు,సత్యప్రకాష్,లక్ష్మారెడ్డి,కౌన్సిలర్లు నదీమ్,పృథ్వి,అజీమ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాధర్,రంజిత్,అభిలాష్ , మల్లారెడ్డి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మటిక నాగయ్య ధర్మశాల కిరాయిదారులతో అధికారులు కుమ్మక్కు

- మోండా సజ్జన్లాల్‌స్ట్రీట్లోని మటిక నాగయ్య ధర్మశాలకు కిరాయిదారులతో దేవదాయ



**సికింద్రాబాద్ , సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** శాఖ అధికారులు కుమ్మక్కై ధర్మశాల ఆదాయానికి గండికొడుతున్నారని మటిక గౌరిశంకర్ ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధర్మశాలకు చెందిన షాపులను ఏళ్ల తరబడి గుప్పిట్లో పెట్టుకుని అతి తక్కువ కిరాయిలు చెల్లిస్తున్నా ఖాళీ చేయించడంలో అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తూ వారికే వత్తాసుపలుకుతున్నారని విమర్శించారు. 1936 సంవత్సరంలో తమ తాత మటిక నాగయ్య ధర్మశాలను ఏర్పాటు చేసి ట్రస్టు కిందకు తీసుకుని వచ్చారని తెలిపారు. తాత తర్వాత తన తండ్రి మటిక లింగప్ప, అలాగే బొంతప్ప, శంకరప్పలు అనువంశిక ధర్మకర్తలుగా పనిచేసి మరణించారని చెప్పారు. అటు తర్వాత వారి వారసులను అనువంశిక ధర్మకర్తలుగా ప్రకటించాల్సి ఉన్నా 2021 నుంచి దేవదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వస్తున్నారని చెప్పారు. రకరకాల కారణాలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని చెప్పారు. అనువంశిక ధర్మకర్తలు వస్తే కిరాయిదారులకు ఇబ్బందులు వస్తాయని అందుకే కిరాయిదారులతో అధికారులు కుమ్మక్కై దాన్ని జాప్యం చేస్తున్నారని అన్నారు. అధికారుల అవినీతిపై సీబీఐ విచారణ జరిపించాలని గతంలో న్యాయవాది నాగిళ్ల శ్రీనివాస్ ఫిర్యాదు చేశారని సీబీఐతో విచారణ జరిపిస్తే అన్ని విషయాలు భయటకు వస్తాయని అన్నారు..

# నియంత పాలనకు ప్రజలే చరమగీతం పాడుతరు...

- రాష్ట్రంలో సీఎంగా కేసీఆర్...మంథనిలో ఎమ్మెల్యేగా మదన్నే వస్తడు
- ప్రజల్లో చైతన్యం కోసం యువకుల పాదయాత్ర అభినందనీయం
- భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్
- పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్



**మంథని, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్రంలోని అట్టడుగు వర్గాలకు అన్యాయం చేస్తున్న రేవంత్‌రెడ్డి నియంత పాలనకు ప్రజలే చరమగీతం పాడుతారని భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షినీ రాకేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధుకర్ భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురికి చెందిన బుర్ర వెంకటేష్, కొండ వెంకటేష్, లక్కెపూర్ గ్రామానికి చెందిన మంథని బన్నీ పాల్ లు మంథని నుంచి సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వరకు చేపట్టిన పాదయాత్రను మంథనిలోని అంబేద్కర్ చౌరస్తాలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ తో కలిసి ఆమె జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి చెందిందని, అయితే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తోందన్నారు. రాష్ట్రంతో పాటు మంథనిలో నియంత పాలన పోవాలని కోరుతూ యువకులు గొప్పగా ఆలోచన చేయడం అభినందనీయమన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకులు మాట్లాడే అవకాశం కూడా కల్పించడం లేదని, ప్రతిపక్షాలు ఎవరికి ఆటంకం కల్గించకపోయినా ఇక్కడ మాత్రం నియంత పాలనను కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు గొంతువిప్పితే పోలీస్ నిర్బంధాలు దాడులు చేస్తున్నారని వారు అన్నారు. ప్రజలు మేల్కోవాలని, యువతలో చైతన్యం రావాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంథనిలో ఎమ్మెల్యేగా బహుజన బిడ్డ పుట్ట మధన్న గెలువడం ఖాయమని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మి ఓట్లేసి గెలిపిస్తే ప్రజావంచన పాలన చేస్తున్నారని, ఈ పాలన పోయి కేసీఆర్ పాలన రావాలని యువకులు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా చేపట్టిన పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని వారు కోరారు.

# 30వ శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**హయత్ నగర్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** శ్రీ చక్ర సహిత మహామాయి రాజరాజేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఈ ఏడాది 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాయి.ఈ సందర్భంగా అక్టోబర్ 11వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరగనున్న శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ 10 రోజుల పాటు అమ్మవారికి వివిధ రూపాల్లో ప్రత్యేక పూజలు, అలంకరణలు, అభిషేకాలు మరియు భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆగమయ్య యాదవ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, నాయకులు వస్పరి వెంకటేష్, జనార్దన్, సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

16
నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
మంగళవారం | హైదరాబాద్
29 - 09 - 2026
www.netisubhodaya.com



## మహిళా పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ వార్షిక తనిఖీ

- బాధితులతో గౌరవంగా, సున్నితంగా వ్యవహరించాలి.. కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి



**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** జిల్లా మహిళా పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి. జానకి సోమవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ రికార్డులను, కేసుల వివరాలను, పిటిషన్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, ఫిర్యాదుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.మహిళలు, బాధితులు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారితో సున్నితంగా, గౌరవంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. బాధితుల వ్యక్తిగత వివరాలు, కేసులకు సంబంధించిన సమాచారంలో గోప్యత పాటించాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో జాప్యం లేకుండా నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఫిర్యాదులపై సకాలంలో స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పోలీస్ అధికారులు, సిబ్బంది విధుల పట్ల పూర్తి క్రమశిక్షణతో వ్యవహరించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసులపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేసేలా విధులు నిర్వహించాలని సూచించారు. స్టేషన్‌లోని రికార్డులు, నిర్వహణ తీరును సమర్థవంతంగా కొనసాగించాలని అధికారులకు తెలిపారు.ఈ వార్షిక తనిఖీలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ కృష్ణయ్య, ఎస్సైలు, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తిని చాటిన ప్యారడైజ్ సినిమా...

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**మంథని, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** మా నీళ్లు మా నిధులు మా ఉద్యోగాల కోసం ఆనాడు తెలంగాణ ఉద్యమం ఎలా సాగిందో అదే తరహాలో ఒక జాతి గుర్తింపు కోసం జరిగిన పోరాటాన్ని చూపించిన ప్యారడైజ్ సినిమా ఉద్యమ స్ఫూర్తిని చాటిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం రాత్రి గోదావరిఖనిలోని రాజేష్ టాకీస్‌లో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, భూపాలపల్లి మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ తో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్యారడైజ్ సినిమాను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరి ఖనికి చెందిన సింగరేణి బిడ్డ ఓదెల శ్రీకాంత్ తీసిన ఈ సినిమా అద్భుతంగా సమాజానికి ఒక సందేశం ఇస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమం ఏ విధంగా కొనసాగిందో, అదే విధంగా మాకు గుర్తింపు కావాలని చేసిన పోరాటాన్ని ఈ సినిమా ద్వారా చూపించారన్నారు., ఈ దేశంలో పుట్టిన బిడ్డలుగా గుర్తింపు లేని అనేక మంది ఉన్నారని, ఇప్పటి వరకు కూడా కొన్ని ప్రాంతాలల్లో గుర్తింపు కోసం ఎదురు చూస్తున్నారని, కొండల్లో కోనల్లో గిరిజన బిడ్డలు, ఇంకా కూడా గుర్తింపు లేకుంటా ఉన్నటువంటి పరిస్థితులు ఈ సమాజానికి చాలాగా తెలియదన్నారు. దేశంలో గుర్తింపు లేకున్న వాళ్ల కోసం దేశంలో ఉన్నటువంటి ప్రజాస్వామ్యవాదులు గుర్తించాలని సూచించారు.ఈ సినిమాలో మాజీ సీఎం కేసీఆర్ ఎలాగైతే ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి మలిదశ ఉద్యంలో తెలంగాణ సాధించుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ కోసం జరిగిన ఉద్యమాన్ని ఒక సందేశంగా చూపిస్తూ కేసీఆర్ ద్వారానే వచ్చినట్లుగా కనబడుతుందన్నారు. కేసీఆర్ దేశానికి ప్రపంచానికి గాంధేయ మార్గంలో అనేక సమస్యలు పరిష్కరించారని చూపించి నారో వారి పాత్ర ద్వారా మళ్లీ ఒకసారి నేటి యువతకి ఒక మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా శ్రీకాంత్ తీసిన ఈ సినిమా ఉందన్నారు. శ్రీకాంత్ ఓదెల గొప్ప డైరెక్టర్‌గా ఎదుగాలని, సింగరేణి బిడ్డగా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్తూ ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## యశోద నగర్‌లో కొత్త సీసీ రోడ్ల పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ శ్రీ రాగుల వెంకటేశ్వర రెడ్డి



**వనస్థలిపురం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** వనస్థలిపురం డివిజన్‌లోని యశోద నగర్ కాలనీలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి పర్యటించారు. యశోద నగర్‌లో కొత్తగా మంజూరైన రోడ్ నంబర్ 5, 6, 7 సీసీ రోడ్ల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌తో మాట్లాడి, కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను నాణ్యతతో, అతి తక్కువ సమయంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులకు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ పాశం అశోక్ గౌడ్, జీహెచ్ఎంసీ ఏఈ శ్రీమతి విఘ్నేశ్వరి, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రమేష్, యశోద నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## సర్పంచ్ భర్త పై ప్రజావాణిలో ఫిర్యాదు



**నిజామాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** సోమవారం ప్రజావాణిలో బందారం సంతోష్ ఎడపల్లి మండలం పోచారం గ్రామానికి చెందిన సర్పంచ్ నీరడి జ్యోతి భర్త నిరడి రవి అధికార దుర్వినియోగం చేస్తున్నారంటూ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.భార్య సర్పంచ్ గా గెలువగా భర్త అన్ని తానై గ్రామంలో అధికారం చెలాయిస్తున్నరని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..నిరడి రవి తానే సర్పంచ్ నంటు అధికారం చలాయించడమే కాకుండా,అధికార కార్యక్రమాలలో పాల్గొంటున్నాడని,ప్రశ్నిస్తే తానే సర్పంచ్ నని చెబుతున్నాడు అన్నారు.అడిగినందుకు టార్గెట్ చేసి షాపు వద్ద ఉన్న మంచినీటి నల్లను మూసి వేయించడం జరిగింది అన్నారు.తనకు నచ్చిన వారికి సపోర్ట్ చేస్తూ,నచ్చని వారిని ఇబ్బంది పెడుతున్నారని,ఎలాంటి అధికారం లేకున్నా సర్పంచిగా చలామణి అవుతున్న రవి పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

- అర్హులకు ఓటు హక్కు కల్పించాలి, ఎస్ఐఆర్ ను రద్దు చేయాలి
- తొలి మేయర్ ధర్మపురి సంజయ్..





**నిజామాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** ఎస్ఐఆర్ ను రద్దు చేసి అర్హులందరికీ ఓట్ హక్కు కల్పించాలని నిజామాబాద్ మాజీ తొలి మేయర్ ధర్మపురి సంజయ్ అన్నారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిజామాబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ నాయకత్వంలో శాంతియుత ర్యాలీ గాంధీ చౌక్ నుండి బస్ స్టాండ్ వరకు నిర్వహించారు.అంతకు ముందు ధర్మపురి శ్రీనివాస్ (డీఎస్) చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ....డి.సంజయ్ గా ఉన్న పేరును ధర్మపురి సంజయ్ గా రాసినందుకు తొలి మేయర్ అయిన తనకే నోటీసులు పంపించారని గుర్తు చేశారు.మాలాంటి వారికె నోటీసులు ఇస్తున్నారంటే మామూలు ప్రజల పరిస్థితి ఏంటి అని ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి ప్రభుత్వం ఓట్లు కొల్లగొట్టడమే ఎజెండాగా పనిచేస్తుందన్నారు.వారికి నచ్చిన వారికి మాత్రమే ఓట్లు వచ్చేలా,మిగతా వారి ఓట్లు గల్లంతయ్యేలా చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓటు హక్కు కల్పించాం.మేము ఇచ్చిన ఓటర్ ఐడి తోనే ఎన్నికల్లో ఓట్లు వేస్తామని అన్నారు.ఎస్ఐఆర్ ను రద్దు చేసి అర్హులకు ఓటు హక్కు కల్పించాలన్నారు.ఇవిఎం తొలగించి పాత పద్ధతి ప్రకారం ఓటింగ్ జరిపించాలన్నారు.బీజేపీ చేసిన కుట్రను తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఎన్నికల కమిషనర్ గా ఉంటూ బిజెపి తొత్తుగా మారిన జ్ఞానేష్ కుమార్ ను రాజీనామా చేయాలని,చేసేవరకు కాంగ్రెస్ పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు.ఈ శాంతియుత ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బహదూర్‌గూడ రైతులకు కేటీఆర్ అభయం: భూ సమస్యల పరిష్కారానికి హామీ



**శంషాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** శంషాబాద్ పరిధిలోని బహదూర్‌గూడ గ్రామ రైతులు ఎదుర్కొంటున్న భూ వివాదాలు, పట్టాల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, నాయకుడు కార్తీక్ రెడ్డి నేతృత్వంలో సోమవారం బహదూర్‌గూడకు చెందిన బాధిత రైతులు కేటీఆర్‌ను కలిసి తమ ఆవేదనను వెలిబుచ్చారు. భూముల విషయంలో తాము ఎదుర్కొంటున్న సాంకేతిక, చట్టపరమైన ఇబ్బందులను ఆయనకు సమగ్రంగా విన్నవించారు. రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన కేటీఆర్, వారిని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసానిచ్చారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరించి, బహదూర్‌గూడ రైతులకు హక్కు పత్రాలు (పట్టాలు) అందజేసే బాధ్యత తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏ కష్టమొచ్చినా బీఆర్ఎస్ పార్టీ రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. ఈ భేటీలో బీఆర్ఎస్ నాయకులు కోన మొల్ల శ్రీనివాస్, ప్రదీప్ రెడ్డి, బుచ్చిరెడ్డి, జయసింహ, బూర్కుంట సతీష్, చెక్కల ఎల్లయ్య, మల్లేష్ బైరమోని, మోహన్ రావులతో పాటు స్థానిక నేతలు చిలకమర్రి పరంధాములు, సాగర్, రాచమల్ల రమేష్, రమేష్ రాథోడ్, రాహుల్, గౌస్, శ్రీకాంత్ మరియు పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఆయాలకు ప్రొసీడింగ్ ఆర్డర్ ఇవ్వాలి



**నిజామాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీలో పనిచేస్తున్న ఇన్స్ట్రక్టర్ టీచర్లు,ఆయాలకు ప్రొసీడింగ్ ఆర్డర్లు ఇచ్చి బకాయి 4 నెలల వేతనాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య,ప్రీ ప్రైమరీ టీచర్లు,ఆయా యూనియన్ కన్వీనర్ టీ.చక్రపాణిలు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించడానికి ప్రీ ప్రైమరీ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని గత సంవత్సరం నుండి మెరిట్ ఆధారంగా వారిని తీసుకోవడం జరిగిందని అన్నారు.తెలంగాణలో నిజామాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా నియామకం చేసిన (ఇన్స్ట్రక్టర్లు) టీచర్లు,ఆయాలకు ప్రొసీడింగ్ ఆర్డర్లు ఇవ్వడం జరిగిందని అన్నారు.కావున నిజామాబాదులో పనిచేసే టీచర్లు ఆయాలకు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్లు ఇచ్చి ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి ఫిరోజ్ అలీ,సురేష్,గౌతమి,సవిత,లత,కవిత,ఆర్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
తెలుగు దినపత్రిక
మంగళవారం | హైదరాబాద్
29 - 09 - 2026
www.netisubhodaya.com



# సిఈసి జ్ఞానేష్ కుమార్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్.

- దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు





**నిజామాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** నిజామాబాదులో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఆందోళన నిర్వహించారు.ఎన్నికల సంఘం వ్యవహార శైలిని నిరసిస్తూ,ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.టి పి సి సి పిలుపు మేరకు డిసిసి అధ్యక్షులు కాటిపల్లి నాగేష్ రెడ్డి,నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పార్టీ కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు.అలాగే రైల్వే స్టేషన్ వద్ద ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి,గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ....ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ బిజెపి పార్టీ తొత్తుగా వ్యవహరిస్తున్నారని,ఓట్లను గల్లంతు చేయడంలో ఎన్నికల సంఘం అనుసరిస్తున్న విధానం పలు అనుమానాలకు తెరలేపుతుందని అన్నారు.అర్హులైన ఓట్లు తొలగిస్తే పౌరులు ఎన్నికల్లో తమ ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందన్నారు.బిజెపికి తొత్తుగా మారిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని నినాదాలు చేశారు.ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ సంస్థ రాజకీయ వ్యక్తులకు అతీతంగా పనిచేయాలని,కానీ అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.ఓటర్ల జాబితాలో పేర్లు తొలగించడానికి ప్రతిపాదిక త ఏమిటో చెప్పాలని అర్హులైన ఓటర్ల పేర్లను ఏ విధమైన కారణాలతో తొలగించారో తెలుపాలని కోరారు.ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కలిగేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలని అన్నారు.కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అలాగే ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను ఆ పదవి నుండి తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశయాలు అజరామరం : భగత్ సింగ్ జయంతి ఉత్సవాలలో వక్తలు

**నిజామాబాద్ , సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** స్వరాజ్య సాధన కోసం చిరుప్రాయంలోనే ప్రాణత్యాగం చేసిన ఉద్యమ యోధుదు భగత్ సింగ్ 119 వ జయంతి వేడుకలను తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ –1 ప్రోగ్రాం ఆఫీసర్ డా.సిహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పున్నయ్య మాట్లాడుతూ....మనుషులను చంపగలం కానీ వారి ఆశయాలను ఎన్నటికీ చంపలేమని కాబట్టే ఇప్పటికి భగత్ సింగ్ ఆయన ఆశయాలలో బ్రతికే ఉన్నాడని తెలిపారు.ఆయన ధైర్యం,ఆత్మవిశ్వాసం,ఆలోచనలు నేటి తరాలకు స్ఫూర్తిగా నిలవాలని పిలునిచ్చారు.మత సామరస్యం,శాంతియుత సహజీవనం,సమానత్వం,సామాజిక న్యాయానికి ఆయన ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ



ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ కె.వి రమణాచారి,పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధిపతి డాక్టర్ పాత నాగరాజు,యూనివర్సిటీ కళాశాల సూపరింటెండెంట్ ఉమారాణి,యూనిట్–3 ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ స్వామిరావు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అమెరికా ఆంక్షలకు తలొగ్గి ప్రజలపై భారం మోపుతున్న మోడీ ప్రభుత్వం






**నిజామాబాద్ , సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ పార్టీ నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా,పాలస్తీనా క్యూబా ప్రజల సార్వభౌమత్వ పోరాటాలకు సంఘీభావంగా కామ్రేడ్ భగత్ సింగ్ జయంతి సభను జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ....కామ్రేడ్ భగత్ సింగ్ దృష్టిలో భారతదేశ విముక్తి అనేది మానవ విముక్తికోసం సాగుతున్న విస్తృత పోరాటంలో ఒక భాగంగా చూడాలన్నారు.పాలస్తీనా ప్రజల పోరాటం హక్కులు,స్వేచ్ఛ,స్వయ నిర్ణయాధికారం కోసం జరుగుతున్నదన్నారు.క్యూబా తన సార్వభౌమత్వాన్ని స్వతంత్ర రాజకీయ మార్గాన్ని కాపాడుకోవడానికి పోరాటం చేస్తుందన్నారు.ఈ రెండు పోరాటాలకు భారత్ ప్రజలు సంఘీభావం తెలపడం అవసరమన్నారు.భగత్ సింగ్ అంతర్జాతీయ వాదంతో కూడిన జాతీయవాది అని అన్నారు.జాతీయ వాదమని చెప్పుకుంటున్న బీజేపీ,ఆర్ఎస్ఎస్ లు అమెరికా సామ్రాజ్య వాద ఒత్తిడికి తలొగ్గి,వారితో వాణిజ్య ఒప్పందం చేసుకుందన్నారు.మన వ్యవసాయ రంగానికి ఉరితాళ్లు బిగిస్తున్నదన్నారు.రష్యా ఆయిల్ కొనవద్దని అమెరికా ఆంక్షలకు మోడీ ప్రభుత్వం తలొగ్గిందన్నారు.తద్వారా మన ఆయిల్ ఖర్చు పెరిగి,ప్రజలపై భారం పెరిగిందన్నారు.పాలస్తీనా,ఇరాన్,క్యూబాలపై అమెరికా ఆంక్షలు,దాడులను మోడీ ప్రభుత్వం ఖండించకపోవడం,ఇజ్రాయిల్ని పొగడడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. భగత్ సింగ్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట స్ఫూర్తితో పాలస్తీనా క్యూబా,ఇరాన్ లకు సంఘీభావం తెలపాలన్నారు.సభ అనంతరం ప్లకార్డులతో ధర్నా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం. నరేందర్ జిల్లా నాయకులుఎం.వెంకన్న,డి.రాజేశ్వర్,కే.గంగాధర్,కే.గణేష్,వి.గోదావరి,ఎం.నారాయణ,ఎం.సాయిబాబా లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ జిల్లా నాయకులు బి.మల్లేష్,డి.కిషన్, బి.మురళి,కే.సంధ్యారాణి,సాయరెడ్డి,బీక్ సింగ్, అనిల్, నసీర్, సృజన్, భాస్కర స్వామి, ఒడ్డెన్న, నాగమణి, చరణ్, రమేష్, మానస తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సబ్ కలెక్టర్‌కు వినతి.

**భద్రాచలం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద ప్రజల సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను అర్హులైన వారికి నేరుగా అందించాలని ప్రజా సంక్షేమ సంఘం మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు అందే దుర్గ కోరారు. ఈ మేరకు సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్‌కు ఆమె ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్నా పేదల జీవన పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదన్నారు. అర్హులైన మహిళలకు భూమి కొనుగోలు చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. పెన్షన్లు నిలిచి పోయి ఇబ్బందులు పడుతున్న ఆసరా లబ్ధిదారులకు తిరిగి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.భద్రాచలం నియోజకవర్గంలో అధ్వానంగా మారిన రహదారులను మరమ్మతులు చేసి ప్రమాదాలను నివారించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో బీపీ, షుగర్, థైరాయిడ్‌తో పాటు అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. హాస్టళ్లు, కళాశాలల్లో విద్యార్థినులకు పరిశుభ్రమైన మరుగుదొడ్లు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను త్వరగా విడుదల చేసేలా చర్యలు



తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ సంఘం మహిళా కమిటీ నాయకులు బర్ల భవాని, వెన్న రేవతి, పుట్ట మేరీ, దాసరి నాగమణి, వేణి, స్వర్ణ, సుజాత, సుత్తి ప్రమీల, సందా మేరీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు : డీఎంహెచ్‌వో డా. కె. ఆనంద్



**మేడ్చల్– మల్కాజిగిరి, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** జిల్లాలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ఆనంద్ సూచించారు. జిల్లా స్థాయి కార్యక్రమ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు, పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా బస్తీ, పల్లె దవాఖానాల సేవలను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు, సిబ్బంది విధుల నిర్వహణను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విధుల సమయపాలనపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు నిర్ణీత సమయాల్లో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.మాతా–శిశు ఆరోగ్య సేవలను బలోపేతం చేయాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సంబంధించిన ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి నవీకరించాలని సూచించారు. బాలికలకు హెచ్‌పీవీ టీకా కార్యక్రమంలో విద్యాశాఖతో సమన్వయం చేసుకుని అర్హులైన విద్యార్థినులందరికీ టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన టీకాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.క్షయ, కుష్ఠు వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టిక్షయ వ్యాధి అనుమానితులను గుర్తించి పరీక్షలు నిర్వహించడం, వ్యాధి నిర్ధారణ అయిన వారికి చికిత్స అందించడం, చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని డా. ఆనంద్ సూచించారు. అదేవిధంగా కుష్ఠు వ్యాధి అనుమానితులను త్వరగా గుర్తించి పరీక్షలు నిర్వహించడం, నిర్ధారణ అయిన వారికి నిరంతర చికిత్స అందించడంతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.అంటువ్యాధులపై నిరంతర నిఘాజిల్లాలో వివిధ అంటువ్యాధులపై నిరంతర నిఘా ఉంచాలని, అనుమానిత కేసులను సకాలంలో గుర్తించి వివరాలను నమోదు చేసి అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధిక రక్తపోటు, మధుమేహం తదితర అసాంక్రమిక వ్యాధులను ముందస్తుగా గుర్తించడం, పరీక్షలు, చికిత్స, తదుపరి పర్యవేక్షణలో నిర్లక్ష్యం లేకుండా క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నిర్లక్ష్యం వహిస్తే చర్యలుప్రజలకు అందించే ఆరోగ్య సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని డా. కె. ఆనంద్ స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై నిబంధనల ప్రకారం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సిబ్బంది కొరతను అధిగమించేందుకు చర్యలుజిల్లాలో సిబ్బంది కొరతను అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలకు అంతరాయం కలగకుండా అవసరమైన మానవ వనరులను సమకూర్చేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలో భర్తీ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు నిరంతరం అందేలా సమయపాలన, బాధ్యత, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## ఏఐసీసీ టీపీసీసీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచబోయిన సురేష్ యాదవ్



**మన్సూరాబాద్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ :** ఏఐసీసీ, టిపిసిసి, పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచబోయిన సురేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా (SIR)ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలను వ్యతిరేకిస్తూ, నైతిక బాధ్యత వహించి కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పోచబోయిన సురేష్ యాదవ్,మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# రూ 3.21 లక్షలకు వినాయకుని లడ్డూ దక్కించుకున్న iNEWS రిపోర్టర్ శ్రీనివాస్ గుప్త





**షాద్‌నగర్, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ** : షాద్‌నగర్ పట్టణంలోని 6వ వార్డులో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వినాయకుని లడ్డూ వేలం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా జరిగింది. ఈ వేలంలో షాబాద్ మండలం బొబ్బిలి గామ గ్రామానికి చెందిన iNEWS రిపోర్టర్ శ్రీనివాస్ గుప్త రూ.3,21,000కు వినాయకుని లడ్డూను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ గణనాథుని లడ్డూను వేలంలో దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిర్వాహకులకు, వేలంలో పాల్గొన్న భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం భక్తులు "గణపతి బప్పా మోరియా" అంటూ నినాదాలు చేస్తూ గణపతి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6 వ వార్డ్ కౌన్సిలర్ రాజు నాయక్, మాజీ కౌన్సిలర్ లతా శ్రీశైలం గౌడ్, 7వ వార్డ్ కౌన్సిలర్ కొప్పునూరి ప్రవీణ్ కుమార్, గణేష్ ఉత్సవ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వంగూరు వెంకటేశ్వరరావు స్వర్ణ నంది అవార్డు



**ఖమ్మం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ** : ఖమ్మం చెందిన ఆకాంక్ష స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులువంగూరు వెంకటేశ్వరరావు స్వర్ణ నంది అవార్డును ప్రధానం చేశారు. ఆదివారం హైదరాబాదులో బిర్లా ఆడిటోరియం నందు మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారు వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి అవార్డులు అందించడం జరిగింది గత 2017 నుండి రక్తదానాలు ప్రమాదాలో చిక్కుకున్న వారిని ఎంతోమందిని కాపాడడం జరిగింది. అనాధ పిల్లలను సుమారు 20 మందిని చేరదీసి ఆశ్రయం కల్పించడం జరుగుతుంది ఇలా స్వచ్ఛంద సేవ చేస్తున్న వంగూరు వెంకటేశ్వర్లకు ప్రధాన్ రామకృష్ణ గౌడ్ ఫిలిం ఛాంబర్ నెంబర్, రత్న సూపరెంట్ ఆఫ్ పోలీస్ రిటైర్డ్ గౌతమ్ రాజు శని సీనియర్ యాంకర్ డాక్టర్ శిరీష రెడ్డి చేతుల మీదగా స్వర్ణ నంది అవార్డు అందజేయడం జరిగింది. నంది అవార్డు వచ్చినందుకు డాక్టర్స్ రాజకీయ నాయకులు ప్రజలు ప్రశంసలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రున్ వాల్ వీరన్న, కమిటీ సభ్యులు శ్రీను, కిరణ్, సుందర్ రావు, భార్గవ్, శైలజ, కళ్యాణి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్-మల్కాజ్గిరి డిఎంహెచ్వో డా. కె.ఆనంద్ ను కలిసిన కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య



**కూకట్పల్లి, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ** :
మేడ్చల్ –మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో సోమవారం రోజు డిఎంహెచ్ఓ డా. కె.ఆనంద్ ను కూకట్పల్లి ప్రెస్ క్లబ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కూకట్పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శి నాగుల అంజిబాబు లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ప్రజలకు అందుతున్న వైద్య, ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు, ఆరోగ్య కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ప్రైవేట్ వైద్య సంస్థల నిబంధనల అమలు తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న వైద్య నిర్ధారణ సేవల్లో నిర్లక్ష్యానికి తావులేదని, నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అందుతున్న ఆరోగ్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకుంటున్నానని పేర్కొన్నారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని, పరిశుభ్రత, పోషకాహారం, వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలను తమ రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని డిఎంహెచ్ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి రిపోర్టర్ జి.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో భద్రాచలం క్రీడాకారుల సత్తా.









**భద్రాచలం, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ** హనుమకొండలో ఈ నెల 26, 27 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాచలం, చెర్ల ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. భద్రాచలానికి చెందిన కే. నవ్య అండర్–16 జావెలిన్ త్రోలో రజత పతకం సాధించగా, ఎస్.కే. అమీన్ అండర్–18 విభాగంలో షాట్‌పుట్‌లో స్వర్ణ పతకం, జావెలిన్ త్రోలో రజత పతకం సాధించింది. బి. పృద్విక కిడ్స్ జావెలిన్ త్రోలో కాంస్య పతకం సాధించింది. అదే విధంగా చెర్లకు చెందిన మడకం శ్రీవిద్య దొర లాంగ్‌జంప్‌తో పాటు 100 మీటర్ల హర్డిల్స్‌లోనూ స్వర్ణ పతకాలు కైవసం చేసుకుని సత్తా చాటింది.విజేతలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీవైఎస్ఓ, అథ్లెటిక్స్ కార్యదర్శి మహేందర్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ అభినందించారు. క్రీడాకారులకు శిక్షణ అందించిన భద్రాచలం అథ్లెటిక్స్ కోచ్ గిరి ప్రసాద్‌ను కూడా వారు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# భగత్ సింగ్ ఆశయంతో దేశభక్తిని చాటుదాం..

- ఓటు తొలగింపును అడ్డుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం
- యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28, నేటి శుభోదయ** :
దేశం కోసం దేశ ప్రజల సమానత్వాన్ని చాటే స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులో ప్రాణాలర్పించిన షహీద్ భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తితో దేశభక్తిని చాటుదామని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ అన్నారు. భగత్ సింగ్ 119 వ జయంతి సందర్భంగా ఈరోజు మియాపూర్ ముజాఫర్ కార్యాలయం వద్ద భగత్ సింగ్ కు నివాళి కార్యక్రమానికి హాజరైన వనం సుధాకర్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ..పంజాబ్ రాష్ట్రం బంగా గ్రామంలో పుట్టిన షాహిద్ భగత్ సింగ్ బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలనకు వ్యతిరేకంగా అతి చిన్న వయసులో పోరాడారని ఆ పోరాటం దేశభక్తితో రంగరించుకుందని అలాంటి దేశభక్తితో నేటి పాలకుల మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడి దేశభక్తి ని చాటుదామని అన్నారు. భగత్ సింగ్ లాంటి త్యాగధనుల స్ఫూర్తితో ఏర్పడ్డ స్వాతంత్ర అనంతరం భారత పాలకవర్గాలు ప్రజల మధ్యన కులం మతం ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలను విభజించి పాలిస్తున్నారని ఇది బ్రిటిష్ పాలనకు మించి పోలేదని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అందరికి ఉండవలసిన ఈ తరుణంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల వ్యవస్థను తన చెప్పుచేతలో ఉంచుకొని మెజార్టీ ప్రజల ఓట్లను తొలగించే ప్రక్రియలో ఎన్నికల కమిషనర్ను నియమించి పెట్టుకుందని ఇది ప్రజాస్వామ్య భారత వ్యవస్థకు సరైనది కాదని అన్నారు. సార్ పేరుతో ఎన్నికల కమిషన్ జ్ఞానేంద్ర కుమార్ ప్రజల ఓట్లను తొలగించే బిజెపి యంత్రంలా ఉన్నారని ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పాలకవరాల అవకాశవాద తప్పుడు విధానాలను ఎండబెట్టడానికి భగత్ సింగ్ ఆశ స్ఫూర్తితో దేశభక్తియుతమైన పోరాటాలు నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జి శివాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇంకా యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కుంభం సుకన్య గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ గ్రేటర్ కమిటీ సభ్యులు అంగడి పుష్ప, దేవ పూజ మధుసూదన్, సభ్యులు రజియా,అమీనా, సుల్తానా బేగం, కొడిపాక రాజు, మరియు శంకరయ్య, ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620